


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం, 27 డిసెంబర్ 2025

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 15



# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు!

జగన్‌కు మంత్రి సవిత హెచ్చరిక

పీపీపీ మోడల్‌లో వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం మద్దతు

## జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడరు

### 2029 నాటికి పేదల సొంతింటి కల నిజం చేస్తాం

**గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు కేటాయింపు... మంత్రి సవిత**

పీపీపీ మోడల్ లో మెడికల్ కళాశాలల నిర్మాణానికి ముందుకొచ్చే కాంట్రాక్టర్లను జైలుకు పంపిస్తామని వైసీపీ బెదిరింపుల కు పాల్పడుతోందని, అదే బెస్ట్ మోడల్ అని సమర్థించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడిని, కేంద్ర మంత్రి అమిత్ షాను కూడా అరెస్టు చేస్తాం అని ప్రకటించగలరా? అని జగన్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు.

పెనుకొండ, మేజర్ న్యూస్

02 పేజీలో



## అక్రమ ఆయుధాల ముఠాపై ఉక్కుపాదం.!!

**జిల్లా ఎస్పీ, జగదీష్ మీడియా సమావేశం!!**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరం లో అక్రమ ఆయుధాల సరఫరాకు పోలీ సులు గట్టి బ్రేక్ వేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం మొరేనా, గ్వాలియర్ ప్రాంతాల నుంచి అక్రమంగా కంట్రీ మేడ్ పిస్టళ్లను తీసుకొచ్చి అనంతపు రంలో విక్రయించేందుకు ప్రయత్నించిన ముఠాను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఆపరేషన్‌లో 5 కంట్రీ మేడ్ ఫిస్టోళ్లు, 7 మ్యాగజైన్లు, 30 లైవ్ బుల్లెట్లు, 3 ఖాళీ బుల్లెట్ షెల్స్, ఒక తల్వార్ స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ. జగదీష్, ఆదేశాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీసు బృందం, అనంతపురం టూ టౌన్, త్రీ టౌన్ మరియు CCS పోలీసుల సమన్వయంతో ఈ అరెస్టులు చేపట్టింది. టెస్ట్ ఫైర్ సమయం లో గాలిలోకి కాల్పులు జరిపిన సమాచారం అందగానే పోలీసులు అప్రమత్తమై, ప్రసన్నాయ పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో రోహిత్

మిగతా 2లో



## టౌన్ ప్లానింగ్ ఇన్చార్జి సూపర్వైజర్ గా బిఎల్ నరసింహయ్య..?

**మునిసిపల్ కార్యాలయంలో విస్తృత చర్చ...**

**ఎమ్మెల్యే గ్రీన్ సిగ్నల్ ఇస్తే లైన్ క్లియర్..!!**

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం కార్పొరేషన్ లో సుదీర్ఘ అనుభవం, సమర్థత కలిగిన అధికారులలో బి ఎల్ నరసింహయ్య ప్రథమ వరసలో నిలుస్తారు. ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ సిబ్బందిలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ నీరజాక్షి దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లుగా ఉన్న మంజుల, దుర్గంజలి పై పని ఒత్తిడి అధికంగా ఉంది. ఈ క్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా బిఎల్ నరసింహయ్య ఇన్చార్జి స్థానంలో నియమితులయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్న ట్లు మున్సిపల్ కార్యాలయ వర్గాలు విస్తృతంగా చర్చించుకుంటున్నాయి. డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ నిబంధనలు అటు ఉం చితే గతంలో కూడా టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా కొందరికి బాధ్యతలు అప్పగించిన దాఖలా లు ఉన్నాయి. ఇదే క్రమంలో ఇంజనీరింగ్ విద్యార్హత కలిగి ఉన్న బిఎల్ నరసింహయ్యకు అవకాశం కల్పించేందుకు ఆస్కారం లేకపోలేదు. అయితే.. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్న

03

## ఆరు నెలల్లో భవనం పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే

## గత ఐదేళ్లలో మాజీ మంత్రి అవినీతి తప్ప, అభివృద్ధి ఎక్కడ ??

**నూతన ఎడిసిస్ బ్యాంకుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, చైర్మన్ కేశవరెడ్డి**

**పాత్రికేయుల కష్టాన్ని గుర్తించాం? త్వరలో స్థలం కేటాయిస్తాం...**

**రైతులకు, ప్రజలకు సేవలు అందుబాటులో తేవడమే నా లక్ష్యం... ఎమ్మెల్యే**



**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్:**
గత వైసిపి మాజీ మంత్రి నియోజకవర్గంలో అభివృద్ధి చేయకుండా, సొంత కార్యకర్తలపై అనుమానాలు వ్యక్తపరుస్తూ అభివృద్ధిని, అఘాల పాతాళానికి తొక్కిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. పట్టణంలోని నూతన ఎడిసిస్ బ్యాంకు భవనం కు శుక్రవారం భూమి పూజ ఎమ్మెల్యే, బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ... సామాన్య రైతు కుటుంబంలో వచ్చిన నాకు రైతుల కష్టాలు సంపూర్ణంగా తెలుసన్నా రు గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం, మాజీ మంత్రి అవినీతులు తప్ప, అభివృద్ధి ఎక్కడ చేశారని గత పాలకులపై ఎమ్మెల్యే మండిపడ్డారు.

04

## జనవరి నుంచి జిల్లా వ్యాప్తంగా డ్రోన్ పెట్రోలింగ్..

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**పుట్టపర్తి, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని, కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని జనవరి 1వ తేదీ నుంచి శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా డ్రోన్ల ద్వారా పెట్రో లింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాల యంలోని ఎస్పీ చాంబర్‌లో 24 లక్షల విలువైన రెండు నైట్ విజన్ డ్రోన్లు, మూడు డే విజన్ డ్రోన్లను పుట్టపర్తి, హిందూపురం, మడకశిర, పుట్టపర్తి అర్బన్, పుట్టపర్తి రూరల్, నల్లమాడ సర్కిల్ పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రోన్లు నేరాల అరికట్టడంలో, శాంతి భద్రతల పరిరక్షణలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. జిల్లాలో సీసీ కెమెరాలతో పాటు నైట్ విజన్, డే విజన్ డ్రోన్లను వినియోగించడం వల్ల నేరాలను నియంత్రించడంతో పాటు, నేరాలు జరిగినప్పుడు దృశ్యాలు రికార్డు కావడం ద్వారా నిందితులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు.దఇప్పటికే హిందూపు రం, మడకశిర, కదిరి, ధర్మవరం, పెనుగొండ ప్రాంతాల్లో నైట్ విజన్ డ్రోన్లను పంపిణీ చేశామన్నారు. కొత్త సంవత్సరం నుంచి పగటిపూటతో పాటు రాత్రి వేళల్లో కూడా డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు

మిగతా 2లో

## రుద్రంపేట పంచాయతీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : రుద్రంపేట పంచాయతీ పరిధిలో మార్నింగ్ స్టార్ గాస్పల్ ప్రేయర్ ఫెలోషిప్ చర్చి నందు కిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక రుద్రంపేట వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ పాల్గొన్నారు. ఎంపీటీసీ మహబూబ్ చర్చి నందు కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. పాస్టర్. కె. ఐజయ్య షా రా ఎంపీటీసీ కి సన్మానిం చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్. సాదిక్ వలి, నాగమణి , షేక్ బార్ ఆరిఫా, సిమ్మి, రెవరెండ్, విజయ్ కుమార్ కుర తాల, జాన్ మనోహర్, మద్దన్న, రవి, నరేందర్ వర్మ,, సుమిత్ర పాల్, శిరోమణి, పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



యాడికి, మేజర్ న్యూస్ : మండలం గుండా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనమును శుక్రవారం స్పెషల్ పార్టీ వారు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ నందు అప్పగించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బలగాల ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించగా మండలం గుండా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనమును పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఏపీ39యు 8440 నంబర్ గల వాహనంలో 270 ప్లాస్టిక్ సంచులు /50 కేజీలు/ 13.50 టన్నుల బియ్యమును, తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఇంటింటికి బియ్యం పంపిణీ

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం పరిధిలోని అన్ని చౌక ధాన్యపు దుకాణం పరిధిలోని గ్రామాలలో శుక్రవారం 65ఏళ్లు నిండిన వృద్ధులకు, వికలాంగులకు డీలర్లు ఇంటికి వెళ్లి బియ్యము, చక్కర పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల 26 నుంచి 30వ తేదీ వరకు 65 ఏళ్ల నిండిన వారికి పంపిణీ చేస్తున్నామని డిల్లర్లు తెలిపారు.

## రీ సర్వేపై ర్యాలీ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రిసర్వే ప్రాజెక్ట్ లో భాగంగా శు క్రవారం కళ్లదేవనహళ్లి, గోవిందవాడ గ్రామాల నందు రిజర్వే పై అవగాహన కల్పిస్తూ గ్రామసభ ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సి, మునివేలు, మండల సర్వేయర్ రవితేజ, వీఆర్ఓ లు సుజాత, శృతి, గ్రామ సర్వేయర్ భవాని, గ్రామ పెద్దలు సోమనాథ్ గౌడ్, వన్నూరుస్వామి, మూర్తి, మాజీ సర్పంచ్ దేవేంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కనేకల్లులో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

### శరణ ఘోషతో మారుమ్రోగిన పురవీధులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు 36వ గ్రామోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి వార్షికోత్సవంలో భాగంగా శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తిని ఉదయం 6 గంటలకు మేళ తాళాలతో శ్రీ చిక్కనేశ్వర వడియార్ చెరువు దగ్గరికి ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి వసంత ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పుణ్యాహవచనం నవగ్రహ ఆరాధన ప్రధాన కలిసే స్థాపన పంచామృత సహిత రుద్రాభిషేకం గణపతి నవగ్రహ ప్రధాన హోమాలు పూర్ణాహుతి అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వామివారిని బంగారు వ్రతంపై ప్రత్యేకంగా అలంకరించి మేళ తాళాల మధ్య విద్యుత్ దీపాలతో పట్టణ ప్రధాన వీధుల గుండా దిగువగేరి వరకు ఊరేగింపుగా వెళ్లి గ్రామం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు తిమ్మప్ప, చిక్కన్న, నాగప్ప, ఆలయ అధ్యక్షులు నాగభూషణం, సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిలు రాపా ప్రకాష్, సుధాకర్, కమిటీ సభ్యులు హోటల్ శివ, మల్లికార్జున, వంట మాస్టర్ శివ, అర్చకులు వినయ్ స్వామి, మాలవేసిన స్వాములు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

అకృత్యాలు, దౌర్జన్యాలు, బెదరింపులతో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి చూస్తే సహించేది లేదని జగన్ ను, వైసీపీ పార్టీ నాయకులను మంత్రి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు ఇంటి నివేశ స్థల ధ్రువీకరణ పత్రాలు మంత్రి సవిత శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన ఓర్వలేక పోతున్నాడని మంత్రి సవిత విమర్శించారు. ప్రజలు సైతం చంద్రబాబు పాలనకు జై కొడుతుండడంతో, జగన్, వైసీపీ నాయకులు రప్పా... రప్పా... అంటూ బెదిరింపులకు పాల్ పడుతున్నారన్నారు. పీపీపీ మోడల్ లో వైద్య కళాశాలలు నిర్మించే కాంట్రాక్టర్లను జైలు పంపిస్తామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. వైద్య కళాశాలలను పీపీపీ మోడల్ లో నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం మద్దతిచ్చిం దని, ఇప్పుడు ప్రధాని నరేంద్రమోడిని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను అరెస్టు చేస్తామని ప్రకటించగలవా..? అని మంత్రి సవిత సవాల్ విసిరారు. 2024లో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం జగన్ అర్థాంతరంగా నిలిపేసిన ఇళ్లను నిధులి చ్చి, గృహ ప్రవేశాలు చేయించామన్నారు. జగనన్న ఇళ్ల పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారని మంత్రి సవిత విమర్శించారు. అర్హులందరికీ సొంతిళ్లు అంతకుముందు పెను కొండ తహసీల్దార్ కార్యాలయంలో పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండలాలకు చెందిన 607 మంది లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలందరి సొంతింటి కల నెరవేర్చుతామన్నారు. అనంతరం లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఆర్డీవో ఆనందరావు, మూడు మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనవరి నుంచి జిల్లా వ్యాప్తంగా

# డ్రోన్ పెట్రోలింగ్..

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో ఈ డ్రోన్లు మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయన్నారు. చోరీల నియంత్రణకు డ్రోన్లు ఎంతో ఉపయోగపడతాయని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు డ్రోన్ల ద్వారా నిఘా కొనసాగిస్తామన్నారు. నైట్ విజన్ డ్రోన్ల ద్వారా దొంగతనాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**వైకుంఠ ఏకాదశి బందోబస్తు:** ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రముఖ వైష్ణవ ఆలయాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ వ్యక్తులు నిర్మించిన ఆలయాల జాబితాను సిద్ధం చేసి, అక్కడ సీసీ కెమెరాల ద్వారా భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామన్నారు. ప్రజలు తమ ఇళ్ల వద్ద, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## ఫిజియోథెరపీ పై వైద్య ఆరోగ్య సిబ్బందికి అవగాహన : వైద్యాధికారి డాక్టర్ పావని



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పలు రకాల సమస్యలను ఫిజియోథెరపీ ద్వారా నయం చేయవచ్చని నిజాం ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మెడికల్ సైన్స్ నుంచి సీనియర్ ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ రమేష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి ఫిజియోథెరపీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిజియోథెరపీ డాక్టర్ రమేష్, ఫిజియోథెరపీ యొక్క ప్రాధాన్యతను వివరించి సాధన చేసి చూపారు. వెన్నునొప్పి, రోడ్డు ప్రమాదంలో గాయపడడం లాంటి కొన్ని రకాల సమస్యలు ఫిజియోథెరపీ ద్వారా నయం చేసుకునే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, సూపర్వై జర్లు శేఖర్, స్వర్ణలత, సి హెచ్ ఓ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోకులం షెడ్ చెక్కులు పంపిణీ చేసిన మండల జాయింట్ సెక్రటరీ కల్యం తిప్పేస్వామి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : గోకులం షెడ్ చెక్కులను పంపిణీ చేసిన తెదేపా సీనియర్ నాయకుడు , మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పే స్వామి.. 2014-2019 మధ్యకాలంలో గోకులం షెడ్డు నిర్మాణం పూర్తి చేసుకున్న 8 మంది రైతులకు సంబంధించిన రూ. 1, 37,295 చెక్కులను మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పే స్వామి చేతుల మీదుగా రైతులకు శుక్రవారం పంపిణీ చేశారు.. అనంతరం రైతులు మాట్లాడుతూ షెడ్యూల్ నిర్మించి బిల్లులు రాక ఇబ్బందులు పడినట్లు తెలిపారు.. అనంతరం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టిలో ఉంచుకుని రైతులు కు బిల్లు లు చెక్కులు పంపిణీ చేపట్టడం ఆనందదాయకంగా ఉందని రైతులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బంక్ పరమేష్, పంచర్ గంగన్న, పరమేష్, మహేష్, క్షేత్ర సహాయకుడు నాగరాజు, బొమ్మన, బుల్లెట్ రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఆయుధాల ముఠాపై ఉక్కుపాదం.!!

*(మొదటి పేజీ తరువాయి)*

పర్మార్ (24), శివం సింగ్ పరిహార్ (25) ఇద్దరూ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు కాగా, నల్లి రాజశేఖర్ రెడ్డి (32) అనంతపురం నగరానికి చెందిన జిమ్ నిర్వాహకుడు. ఆయుధాలను స్థానికంగా విక్రయించి లాభాలు పొందాలనే ఉద్దేశంతో ఈ ముగ్గురు కలిసి కుట్ర పన్నినట్లు విచారణలో వెల్లడైంది. పోలీసుల దర్యాప్తు ప్రకారం, మధ్యప్రదేశ్లో ఒక్కో కంట్రీ మేడ్ గన్ను రూ.40,50 వేలకే కొనుగోలు చేసి, ఆంధ్రప్రదేశ్లో విక్రయిస్తే ఒక్కో గన్పై రూ.20,30 వేల వరకు అక్రమ లాభం వస్తుందని నిందితులు ఆశించారు. ఈ ఆశతోనే ఎక్కువ సంఖ్యలో ఆయుధాలు తెప్పించి విక్రయిం చేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, ఆయుధాల సరఫరా వెనుక ఉన్న ఇతర వ్యక్తులపై దృష్టి సారించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ ఆయుధాల కలిగి ఉండటం, వినియోగించడం తీవ్రమైన నేరమని, ఇటువంటి చర్యలను ఏ మాత్రం సహించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజల భద్రతకు ముప్పు కలిగించే గన్ కల్చర్పై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ విజయవంతమైన ఆపరేషన్లో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## టిడిపి కార్యకర్తకు ట్రై స్కూటర్ అందించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన చెన్నప్ప



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కందుదురు చెన్నప్పకి ట్రై స్కూటర్ వాహనాన్ని ఎమ్మెల్యే ఇప్పించారు. కంబదూర్ చెన్నప్ప టిడిపి పార్టీకి కరుడుగట్టిన కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం, పార్టీ కోసం నిరంతరం శ్రమ పడుతూ, కార్యకర్తలను చైతన్యం పరచడంలో చెన్నప్ప ముందుంటారు ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు, చిన్నప్పకు మూడు చక్రాల ద్విచక్ర వాహనం ప్రజా వేదికలో ఎమ్మెల్యే సొంత నిధులతో చెన్నప్పకు వాహనాన్ని ఎమ్మెల్యే అందజేశారు. పార్టీ కోసం కష్టపడుతున్న నన్ను గుర్తించి ఎమ్మెల్యే సొంత నిధులతో నాకు మూడు చక్రాల వాహనం ఇప్పించారని, గతంలో ఏ ఎమ్మెల్యే కూడా నాకు సహాయం అందించలేదని చెన్నప్ప అన్నారు అనంతరం ఎమ్మెల్యేకు చెన్నప్ప కృతజ్ఞతలు తెలిపారు.

## జనవరి 10నుంచి సంక్రాంతి సెలవులు

**బొమ్మనహళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహళ్ మండలంలోని అన్ని పాఠశాలలకు జనవరి 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది రోజులు పాటు సెలవులు ఉంటున్నట్లు ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ఈ సెలవులు వర్తిస్తున్నాయి. జనవరి 19వ తేదీ పాఠశాలలో ప్రారంభమవుతాయి.

## అశోక్ నగర్ ఈసీఐ చర్చిలో మిన్నంటిన క్రిస్మస్ సంబరాలు



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : అనంతపురం (అశోక్ నగర్) స్థానిక అశో క్ నగర్లోని ఈసీఐ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిం చబడ్డాయి. లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి ఆవరణను విద్యుత్ దీపాలతో మరియు క్రిస్మస్ ట్రీలతో సుందరంగా అలంక రించారు. చర్చ్ నిర్వాహకులు మరియు ముఖ్య అతిథులు కలిసి క్రిస్మస్ కేక్ను కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాస్టర్ గారి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. లోకకళ్యాణం కోసం మరియు శాంతి సౌభాగ్యాల కోసం ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ వేడుకల్లో చర్చి కమిటీ సభ్యులు, వార్డు ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ కుటుంబాలు పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు.





## పంట కోతలకు వెళితే అడ్డుకుంటున్నారు..

# కొలిక్కిరాని భూ వివాదం

**విడపనకల్లు, మేజర్ న్యూస్** : మండలంలోని వేల్పుమడుగు గ్రామానికి చెందిన పట్టా భూమిలో గందరగోళం నెలకొంది. గత రెండేళ్లకు పైబడి కొనుగోలు దారు జయకుమార్ కు పొలం సమీపంలో ఉన్న జనార్ధన పల్లి గ్రామస్తులకు (జనార్ధన్ నాయుడు) భూమి విషయంలో వివాదం నడుస్తోంది. తాజాగా శుక్రవారం కొనుగోలుదారు జయకుమార్, తన బంధువులు, కూలీలతో కలిసి పొలంలో పంట కోతులకు వెళుతుంటే జనార్ధన్ పల్లి సర్పంచ్, మరికొందరు అడ్డుకునే ప్రయత్నం చేయగా వారు ససేమిరా అనడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. తమ పట్టా భూమిలో సాగుచేసిన కంది పంట కోతలకు వెళ్తుంటే అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నిస్తూ వారు నూర్పిడి యంత్రంతో కంది కోతలు ప్రారంభించారు. దీంతో జనార్ధన్ పల్లి సర్పంచ్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఉరవకొండ సిఐ మహానంది, సర్కిల్ ఎస్సైలు కాజా హుస్సేన్, జనార్ధన్ నాయుడు, నాగ స్వామి, గుత్తి, కసాపురం ఎస్ఐలు వెంకటస్వామి, సురేష్ తో కలిసి ఘటన స్థలానికి చేరుకొని కొనుగోలుదారు జయకుమార్, మామ కొడికి గోవిందు, ఇతర బంధువులతో మాట్లాడారు. ప్రస్తుతం భూమి వివాదంలో ఉందని పంట కోతలు ఆపాలని పోలీసుల తో కలిసి అడ్డుకోగా, పొలం కొనుగోలుదారు జయకుమార్, మామ కొడికి గోవిందు పోలీసులతో మాట్లాడుతూ ఎలాంటి భూమి వివాదం లేదని, కోర్టు ఆదేశాలతోనే తమ పట్టా భూమిలో కోతలు వేస్తున్నామని, భూవివాదాల్లో పోలీసుల జోక్యం చేసుకుంటే ఎలాగని వాదనకు దిగారు. పట్టా భూమి మీద అయితే మంది మార్బలంతో వస్తే ఎలాగని, అనవసరమైన అల్లర్లు సృష్టించి గ్రామాల్లో చిచ్చు రేపొద్దనీ, సమస్యను రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని సిఐ మహానంది సూచించారు. సమీప గ్రామం జనార్ధన పల్లి గ్రామస్తులు సదురు భూమి గత ఐదు దశాబ్దాల కాలంగా గ్రామ దేవాలయానికి చెందిన ఆస్తిగా భావిస్తున్నామని, అసలు భూమి హక్కుదారులు ఎవరో తేలాల్సి ఉందని, అధికారుల ఆ దిశగా చర్యలు చేపట్టాలని వాదనకు దిగారు. కాసేపటికి అక్కడికి చేరుకున్న రెవెన్యూ అధికారులు, కూడేరు సిఐ రాజు రికార్డులు పూర్తిస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని, అప్పటిదాకా ఇరువురు పంట కోతలకు వెళ్లరాదని తేల్చి చెప్పారు. బాధితులు జయ కుమార్, మామ కొడికి గోవిందు రాజకీయ జోక్యంతో భూమి విషయంలో అనవసరంగా అడ్డంకులు సృష్టిస్తున్నారని, పట్టా భూమి తమకు దక్కకుంటే ప్రాణాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమయోజన పథకం ద్వారా రూ.2లక్షల చెక్కు అందజేత



**కంబదూరు, మేజర్ న్యూస్** : మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం నందు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కు పంపిణీ చేశారు. కంబదూర్ మండల కేంద్రంలోని ఇటీవల జంగం మంజునాథ్ అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించాడు. ఇతను ఎస్ బి ఐ బ్యాంకు నందు ప్రధానమంత్రి జీవనజ్యోతి స్కీమ్ కు రూ.436లు చెల్లించడంలో తద్వారా అతని భార్య అయినా మల్లేశ్వరమ్మకు రూ.2,00,000లు ఎస్ బి ఐ బ్యాంక్ నందు క్రెడిట్ కావడం జరిగింది. అందులో భాగంగా చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంబదూరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ రాంబాబు, కుందుర్పి కౌన్సిలర్ మోహన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాకతో కిటకిటలాడిన ప్రజావేదిక

### ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేసిన కవిత బొజ్జన్న



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** ఇటీవల నామినేట్ పోస్టులు పొందిన టిడిపి నాయకులు ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు సన్మానించడానికి ప్రజా వేదిక లో నిండుగా కళకళలాడింది. జిల్లా పార్లమెంట్ కార్యనిర్వాహ క కార్యదర్శిగా గొల్ల సర్పంచ్ కవిత బొజ్జన్న ఎమ్మెల్యే సురేంద్రబాబుకు గజమాలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కవిత బొజ్జనాలు మాట్లాడుతూ... అంకితభావంతో పార్టీకి పని చేసిన వ్యక్తులకు గౌరవపదమైన పోస్టులు ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో దక్కయని వారు కొనియాడారు. అనంతరం ప్రజావేదికలో ఎమ్మెల్యేకు గజమాలతో సన్మానం చేసి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలను కార్యాలయాల చుట్టూ అనవసరంగా తిప్పుకోవద్దు..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచే యాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ర సూచించారు. శుక్రవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పల్లె సింధూర సూచించారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జీకి తగిన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికా రులపై ఉందని, ప్రజలను కార్యాలయం చుట్టూ అనవసరంగా తిప్పుకోవద్దని సూచించారు. ఒక గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీ మళ్లీ గ్రీవెన్స్ లో రాకూడదన్నారు. రెవిన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు వస్తున్నాయని ఈ విషయంపై తాహసి ల్దారులు ప్రత్యేక దృష్టి సారించి వాటికి పరిష్కారం చూపాలన్నారు. భవిష్యత్తు లో ఇలాంటివి పునరావతమైతే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబు కు ఘన సన్మానం చేసిన.. జిల్లా మార్కెట్ చైర్పర్సన్ పల్లవి



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుకు అనంతపురం జిల్లా మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్ల పల్లవి, ఎమ్మెల్యే స్వగృహంలో ఘన సన్మానం చేశారు. అనంతరం మార్కెట్ చైర్పర్సన్ పల్లవి మాట్లాడుతూ... జిల్లా మార్కెట్ యార్డ్ పదవికి ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారని, మార్కెట్ యార్డ్ చైర్మన్గా నియమితులైన మొదటిసారి ఎమ్మెల్యే స్వగృహంలో కలిసామన్నారు.

## మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్ ను ఘనంగా సన్మానించిన క్లస్టర్ ఇంచార్జ్ బోగేష్ చౌదరి



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్ను, కళ్యాణదుర్గం రూరల్ క్లాస్టర్ ఇంచార్జ్ బోగేష్ చౌదరి శుక్రవారం పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్ లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరమాసి చక్రవర్తి, రవితేజలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన...



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావి వెంకటంపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏపీవో రాజ్యలక్ష్మి పరిశీలిం చారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు.

## భాస్కర్ అగ్రి సొల్యూషన్స్

# ఎరువుల లైసెన్స్ రద్దు..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీ కంఠం సర్కిల్ లో ఉన్న భాస్కర్ అగ్రి సొల్యూషన్స్ రిటైల్ ఎరువుల దుకాణం లైసెన్స్ రద్దు చేస్తూ జిల్లా వ్యవసాయ అధికారి శుక్రవారం ఆదేశాలు జారీ చేసినట్లు అనంతపురం డివిజన్ వ్యవసాయ అధికారి జీఎం అల్తాఫ్ అలీఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 భాస్కర్ అగ్రి సొల్యూషన్స్ దుకాణంలో గుత్తి ఏడిఏ వెంకటరాముడు, అనంతపురం ఏవో వెంకట్ కుమార్ లు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచి, సరైన రికార్డులు లేని 23.125 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారన్నారు. దీనిపై ఏవో వెంకట్ కుమార్ జిల్లా వ్యవసాయ అధికారికి ఈనెల 12న రిపోర్ట్ అందజేశారని, రిపోర్టు ఆధారంగా భాస్కర్ అగ్రి సొల్యూషన్స్ నిర్వాహకులకు నోటీసులను జిల్లా అధికారి జారీ చేయగా, దుకాణ నిర్వాహకులు తమ వివరణలో అక్రమంగా ఎరువులు నిలువ చేసినట్లు ఒప్పుకొని ఈనెల 23న వివరణను జిల్లా వ్యవసాయ అధికారికి సమర్పించారని ఏడిఏ తెలిపారు. వివరణ అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అగ్రి సొల్యూషన్స్ ఎరువుల దుకాణం లైసెన్స్ రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారని ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ తెలియజేశారు.

## సర్టిఫికెట్ల కోసం తిప్పలు

### మరమ్మతుల పేరుతో వేధింపులు



**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మెడికల్ రికార్డు సెక్షన్ వ్యవహారం ఆసుపత్రికి వచ్చే వారికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. మెడికల్ రికార్డ్ సెక్షన్ విభాగంలో కంప్యూటర్లు పనిచేయడం లేదని ఇతరత్రా కారణాలతో వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు రోజుల తరబడి వేచి ఉండాలంటే ఎలా సాధ్యమవుతుందంటూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాల్సిన అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శుక్రవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు పెద్ద ఎత్తున చేస్తున్నారు. సరైన విధంగా సమాధానం కూడా చెప్పలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అనంతపురం జిల్లా సబ్ జూనియర్ రగ్బీ జట్ల ఎంపికలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : ఈనెల 27 తేదీన అనంతపురం జిల్లా సబ్ జూనియర్ రగ్బీజట్ల ఎంపిక పోటీలు ఏ జి ఎస్ క్రీడామైదానంలో సబ్ జూనియర్ బాలురు, బాలికల విభాగంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు , కార్యదర్శి శివ శంకర్ తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు డిసెంబర్ నెల చివరీ వారంలో జరగబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ రగ్బీ పోటీలలో అనంతపురం జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 10 గంటలకు ఈ ఎంపిక పోటీలకు ఏ జి ఎస్ పాఠశాలలో పాల్గొన్నాలని తెలిపారు. ఇతర వివరాల కోసం 8341411083 లో సంప్రదించాలని కోరారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నగర కార్యదర్శి నాగ విశ్వనాథ్

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** అనంతపురం గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ ను జనసేన నగర కార్యదర్శి కొత్తచెరువు నాగ విశ్వనాథ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ.. జనసేన పార్టీ సిద్ధాంతమైన పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానంలో భాగంగా మొక్కను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటేష్, మహేష్, మురళి, సాయి తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ దయాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణ పోలీసుస్టేషన్ సబ్ఇన్సపెక్టర్గా దయాకర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్ర తల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. మట్కా, జూదం, అక్రమ మద్యం తదితర అసాంఘిక కార్యక్రమాలు పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. సింగనమల ట్రైని ఎస్సైగా విధులు నిర్వహిస్తూ తాడిపత్రి పట్టణానికి దయాకర్ రెడ్డి బదిలీ అయ్యారు.

## టౌన్ ప్లానింగ్ ఇన్చార్జి సూపర్వైజర్‌గా బిఎల్ నరసింహయ్య..?

( మొదటి పేజీ తరువాయి)

సంకల్పంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే ఈ ప్రక్రియకు లైన్ క్లియర్ అవుతుందని లో సందేహమే లేదు. బి ఎల్ నరసింహయ్య టౌన్ ప్లానింగ్ సెక్షన్కు రావడం వల్ల ఆయన అనుభవం సమర్ధత ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడుతుందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

## సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని మారెమ్మగుడి మరియు దుగ్గిలమ్మ గుడి వద్ద రూ.56.50 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన, ప్రాశస్తమైన ఈ రెండు ప్రధానమైన రోడ్ల పనులకు భూమిపూజ చేయడం శుభసూచకమన్నారు. మారెమ్మ, దుగ్గిలమ్మ దేవతల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇప్పటికే సుమారు రూ.4 కోట్లతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మరో రూ.3 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తామన్నారు. అమృత్ పథకం కింద రూ.78 కోట్లతో తాగునీటి వ్యవస్థను విస్తరిస్తామన్నారు. బీటీపీ, గౌడ, మల్లాపురం లే అవుట్ల లాంటి శివారు ప్రాంతాలకు రక్షిత మంచినీటిని అందించే కార్యక్రమాలను త్వరలోనే చేపడతామన్నారు. అంతే కాకుండా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మున్సిపల్ మంత్రి రూ.23 కోట్ల ప్రత్యేక నిధులను ఇవ్వడానికి ఒప్పుకున్నారన్నారు. రాబోయే మూడున్నరేళ్ల కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి రాయదుర్గం ను అభివృద్ధి పథంలో తీసుకెళతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టంకశాల హనుమంతు. పురుషోత్తం , రామాంజనేయులు , పైతోట అంజి , బండి భారతి ,సుమలత తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పావని బదిలీ..



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పావని బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన బదిలీ జాబితాలో ఆమెను పార్వతీపురం కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆమె స్థానంలో ఎం అంజయ్యకు డిప్యూటీ కమిషనర్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు పేర్కొన్నట్లు సమాచారం.

## కేఆర్ సినీ ప్రొడక్షన్‌లో నూతన చలనచిత్రం రుద్రవన ప్రారంభం..

**కన్నడ ఫిలిం సూపర్ స్టార్ ఉపేంద్ర చేతుల మీదుగా ముహూర్తం షాట్**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** బెంగళూరులోని మారెమ్మ దేవాలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న చలనచిత్రాన్ని ముహూర్తం షాట్ తో ప్రారంభించడం జరిగిందని నిర్మాత కుమార్ సి.వి తెలియజేశారు.కె ఆర్ సినీ ప్రొడక్షన్ లో "రుద్రవన" అనే చిత్రాన్ని రూపొందిస్తున్నామని డైరెక్టర్ వి.బాలమురళి నాయక్ & ఈశ్వర్ చల్లా తెలిపారు. ఈ సినిమా ముహూర్త కార్యక్రమం శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ చిత్రం ముహూర్తం షాట్ కు కన్నడ ఫిలిం సూపర్ స్టార్ ఉపేంద్ర చేతులు మీదుగా మూవీ గ్లింప్స్ ని లాంచ్ చేశారు.మూవీ డైరెక్టర్ వి బాల మురళి నాయక్ & ఈశ్వర్ చల్లా మరియు ప్రొడ్యూసర్ కుమార్ సి.వి కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. త్వరలో స్టార్ట్ కాబోయే సినిమా లో కన్నడ ఫిలిం సూపర్ స్టార్ ఉపేంద్ర కూడా మెయిన్ లీడ్ చేస్తునారు అని డైరెక్టర్ తెలియజేశారు.ఈ మూవీ లో హీరో హర్షిత్ శెట్టి, హీరోయిన్ మాణికరాజ్ నటిస్తున్నారని, ఈ సినిమా మార్చి నెలలో నుండి స్టార్ట్ అవుతుందని మూవీ డైరెక్టర్ వి బాలమురళి నాయక్ & ఈశ్వర్ చల్లా వెల్లడిశీచారు. ఈ సినిమాకి సంతోష్ & శివగంగ మూవీ కో డైరెక్టర్స్ గా చేస్తున్నారు. తదితర అంశాలు తర్వాత వెల్లడిస్తామని తెలిపారు.

## స్పృహ తప్పి పడిపోయిన వ్యక్తిని భూమి తల్లి ప్రాణం తీసింది

**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన 38 వయసుగల బోయ హనుమంతు అనే యువకుడు నిండు అమావాస్య రోజు, వారి అత్త స్వగ్రామమైన మానిరేవు కొండాపురంలో అకస్మాత్తుగా కింద పడి గాయాలవ్వగా, చికిత్స నిమిత్తం అనంతపురంలో ఓ ఆస్పత్రికి 5 రోజుల క్రితం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య మాధవి, కుమారుడు అఖిల్ అను 6 సంవత్సరాల వయసు గల బుద్ధి మాంధ్యత కుమారుడు ఉన్నాడని గ్రామస్తులు తెలిపారు. వీరికి కనీసం పూట కూడా గడవని పరిస్థితి అని గ్రామస్తులు తెలియజేశారు. వీరిపై దయవుంచి సహాయం చేయాలని ఎమ్మెల్యే సురేంద్రబాబుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మందుల కోసం ఇక్కట్లు..

**టాబ్లెట్లు దక్కాలంటే యుద్ధం చేయాల్సిందే**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దౌర్భాగ్యం**

**చిత్తశుద్ధి లేని వ్యవహారంతో అవస్థలు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు మందులు దక్కాలంటే యుద్ధం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. చిత్తశుద్ధి లేని అధికార యంత్రాంగా వ్యవహారంతో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్న అధికారులు మాత్రం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి అధికారులు చొరవ చూపకపోవడంతో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. కేవలం రెండు కౌంటర్లను మాత్రమే ఏర్పాటు చేయడంతో ఆసుపత్రికి వచ్చే వేల సంఖ్యలోని రోగులు అనేక అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా వేల సంఖ్యలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం పెద్ద ఎత్తున కౌంటర్లను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేగవంతంగా వారికి మందులు అందించాల్సిన ప్రక్రియకు అధికార యంత్రాంగం చొరవ చూపాల్సి ఉంది. వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోవడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని దయనీయ పరిస్థితికి వారే ప్రధాన కారణమంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఇలాంటి పరిస్థితి నెలకొని ఉండడం పై ప్రభుత్వ పెద్దలకు ఏమాత్రం అవగాహన లేని నేపథ్యంలోనే ఇలాంటి పరిస్థితి దాపురించిందని విమర్శిస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు కేవలం తమ క్యాబిన్లకు లక్షల వ్యయంతో కొత్త హంగులను తయారు చేసుకున్న అధికార యంత్రాంగం ఇలాంటి వాటిపై ఏరోజు చర్యలు తీసుకోలేదు.

దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు సంబంధించి ఓపి దగ్గర నుండి డిశ్చార్జ్ అయ్యేంతవరకు అనేక వేయ ప్రయాసలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం అధికారులు ఎప్పటికప్పుడు చొరవ చూపాల్సిన అవసరం ఉన్నవారు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో తరచూ టాబ్లెట్లు అందించే కౌంటర్ల వద్ద ఘర్షణలకు పాల్పడుతున్నారు. చిత్తశుద్ధి లేని వ్యవహారంతోనే ఇలాంటి పరిస్థితి నెలకొందని అధికార తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆరు నెలల్లో భవనం పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే..







▸▸ మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రి ఇంటికి సొంత కార్యకర్తలు వెళితే, వారి మొబైల్ ఫోన్లను బయటపెట్టి, మాజీ మంత్రి కలిసే దుస్థితి వైసీపీ నాయకులకు , ప్రజలకు ఏర్పడిందన్నారు. ఐదేళ్లలో అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు తప్ప నియోజకవర్గ అభివృద్ధి చెందలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఎన్నడూ లేని విధంగా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తుంటే, ఓర్వలేక వైసీపీ నాయకులు మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. గతంలో కనీసం అద్దె భవనం ఉన్న అధ్వానంగా ఉందని ఎమ్మెల్యే వాపోయారు. కళ్యాణ్ దుర్గం ప్రాంతం హార్టికల్చర్ హబ్ గా హార్టికల్చర్ హబ్ గా ఎంపిక చేసిందని, త్వరలో బిటిపి కూడా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అప్పుల్లో నెట్టిన, కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివృద్ధిని ఆపలేదని ధీమా వ్యక్తం చేశారు. పాత్రికేయుల కష్టాన్ని ప్రతి దినం చూస్తున్నామని, త్వరలో పాత్రికేయులకు స్థలం కేటాయించి, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. నియోజకవర్గంలో నిరుపేద కుటుంబానికి సంబంధించిన పిల్లలకు ఉన్నత చదువులు కోసం, బ్యాంకర్లతో మాట్లాడి ఎడ్యుకేషన్ లోను మంజూరు చేస్తామన్నారు. ఆరు నెలల్లో భవనాన్ని పూర్తి చేస్తామని, డైరెక్టర్ కోసం భవనం పై రూములు కట్టిస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి, వారి సేవలు చేయడమే నా లక్ష్యం అని సురేంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం ఏడిసి సి చైర్మన్ కేశవరెడ్డి కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సురేఖ రాణి, సింగల్ విండో చైర్మన్ నారాయణ, వాల్మీకి డైరెక్టర్ వైపి రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ లక్ష్మీదేవి రమేష్, కన్వీనర్లు పాలబండ్ల శ్రీరాములు, కురుబ శివన్న, గోళ్ళ వెంకటేశులు, బిజెపి నాయకులు మల్లారెడ్డి, జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక వాహనాల తనఖీ..



**చిలమత్తూరు మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తురు మండలం కొడికొండ చెక్పోస్ట్ ను ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య కోడికొండ చెక్ పోస్ట్ నందు దగ్గరుండి వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఎటు పరిస్థితిలోనూ కర్ణాటక నుంచి అక్రమంగా తరలించే మద్యం, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా రాష్ట్రంలోకి నిషేధిత పదార్థాలు రాకూడదు అన్నారు. 44వ జాతీయ రహదారి కావడంతో నిరంతరంగా వాహనాలు రాకపోకలు అధిక సంఖ్యలో ఉంటాయని అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయాలన్నారు. వాహనాల తనిఖీ అనేది నిరంతర ప్రక్రియ అని అన్నారు. వాహనాల తనిఖీలు నిషేధిత పదార్థాల రవణాను పూర్తిస్థాయిలో అడ్డుకోవచ్చున్నారు. అనంతరం ఆయన స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను పరిశీలిస్తూ ఎస్సై విజయకుమార్ కు సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా పెనుగొండ, హిందూపురం, పుట్టపర్తి స్టేషన్ కూడా తనిఖీలు నిర్వహించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**ప్రజలేనా సర్వస్వం, ప్రజలకు అండగా ఉండటం నా ధర్మం : ఎమ్మెల్యే**



**కళ్యాణ్ దుర్గం టౌన్ మేజర్ న్యూస్::** 34 మంది బాధితులకు, 18,20,000 వేల రూపాయల చెక్కులను ప్రజావేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ఎక్కువ శాతం బాధితులు ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారన్నారు. ప్రజలే నా సర్వసం? ప్రజా శ్రేయస్సు నా ముఖ్య ఉద్దేశ్యం అంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చడానికి నిత్యం ప్రజల మధ్యలో ఉంటానని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ప్రజా సమస్యలు ఏమి ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రజా వేదికలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### ప్రతి ఆటో వాహనదారు
## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..



**తలుపుల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపాన ఉన్న చింతతోపు వద్ద శుక్రవారం ఆటో డ్రైవర్లతో ఎస్సై చెన్నయ్య ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఎస్సై చెన్నయ్య ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ పాటిం చడం, సిగ్నల్స్‌కు కట్టుబడి ఉండడం వంటి అంశాలపై సూచనలు చేశారు. ఆటో వాహనదారులు పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను తరలించ రాదన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గడమే కాకుండా తమ కుటుంబాలకు భద్రత కలుగుతుందని ఆయన తెలిపారు. నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే ఆటో డ్రైవర్ల పై కట్టించారు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ సిసి విద్యార్థులకు బీరువా వితరణ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల ఎన్ సిసి విద్యార్థులకు 10,000 విలువచేసే బీరువా ను శుక్రవారం నిమ్మకాయ ల రామాంజి కుమారులు నిమ్మకాయల పరంధామ, నిమ్మకాయల హరిప్రసాద్ అందజేశారు. ఎన్సిసి పిఓబిసి రమేష్ బీరువా వితరణ చేయాలని కోరడంతో బీరువాను అందించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు ముందుండి సాయం చేస్తున్న దాతలకు విద్యార్థులు తరపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులు ఐక్యూ పెంచుకోవాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** జగరాజుపల్లి కేజీబీవీ విద్యార్థులతో రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు. శ్రీ సత్య సాయి జిల్లా జగరాజుపల్లి. గ్రామంలో గల కేజీబీవీ లో విద్యార్థులతో ఐక్యూ పెంచుకోవడం ఎలా అన్న అంశంపై చర్చ కొనసాగింది .తిన్న అన్నం నీళ్లు గాలి వల్ల వచ్చిన శక్తిని ఏ విషయాలకు సద్వినియోగం చేయాలన్న జ్ఞానం కలిగి ఉండాలని మనిషికి పరబ్రహ్మ స్వరూపమైన అన్నం ద్వారా శక్తి వస్తే వచ్చిన శక్తిని ఏ కార్యం కోసం వినియోగిస్తున్నారన్నది, విద్యార్థులు గుర్తించాలని అలా అనవసరమైన పనులకు కేటాయించే శక్తిని తనలో నిలుపుకుంటే అదే శక్తి మేధాశక్తిని పెంచి ఐక్యూ లెవెల్ ను పెంచి ఉన్నతమైన ఉత్తమమైన ఆలోచనలు పనులు చేయగలుగుతారని తెలియజేశారు. మనిషి తప్పు మార్గంలో ప్రవర్తిస్తే బ్రహ్మ శక్తిని కోల్పోతాడని సరైన మార్గంలో ప్రయాణిస్తే ఉత్తమమైన స్థాయిని చేరుకుంటాడని తెలియజేశారు .ప్రతి విద్యార్థి ఆసన ,ప్రాణాయామ మంచి పనుల వల్ల బ్రహ్మ శక్తిని పెంచుకొని ఐక్యూ లెవెల్ ని పెంచుకొని తల్లిదండ్రులకు దేశానికి సేవ చేయాలని వారు హితవు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత కూడా మాట్లాడించారు .ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ఎరువుల దుకాణం తనిఖీ



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ఎరువులు దుకాణం ను తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, అగ్రికల్చర్ అధికారి శ్రీలత తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా వారి వద్ద ఉన్న స్టాక్, రైతులకు అందిస్తున్న యూరియా ను పరిశీలించారు , అదేవిధంగా స్టాక్ సక్రమంగా ఉందా లేదా అని కూడా పరిశీలించారు, ప్రతి రైతుకు 2 లేదా 3 ప్యాకెట్ల యూరియా అందించాలని తహసిల్దార్ సూచించారు మండల కేంద్రమైన లేపాక్షిలోని భాగ్యలక్ష్మి ఎంటర్ ప్రైసెస్ ఎరువుల దుకాణం తనిఖీ చేసి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సేవల్లో
# వేగం పెంచాలి

### ధర్మవరం ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్



**ధర్మవరం,టౌన్ డిసెంబరు 26 మేజర్ న్యూస్** రెవెన్యూ సేవల్లో వేగం పెంచి.. ప్రజలలో రెవిన్యూ శాఖ ప్రతిష్టను పెంచాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మవరం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కార స్థితి, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం కార్యాలయ సిబ్బందితో రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారం, దరఖాస్తుల పెండింగ్ తగ్గింపు, ప్రజలకు అందే సేవలను మరింత వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. రెవెన్యూ సేవల్లో జాప్యం జరగకుండా, ప్రభుత్వ నిర్దేశించిన గడువుల్లోనే పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, డివిజినల్ పరిపాలన అధికారి ఎస్. ఖతీజున్ ఖుఫ్ర తోపాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రయవిక్రయాలు జరపరాదు

### తహశీల్దార్ దేవేంద్ర నాయక్



సూర్య ఎఫెక్ట్

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి పై కబ్జాదారుల కన్ను అనే శీర్షికన నేటి సూర్య దినపత్రికలో శుక్రవారం ప్రచురించిన కథనానికి తహసీల్దార్ దేవేంద్ర నాయక్ స్పందించారు. శుక్రవారం రెవెన్యూ సిబ్బంది తో కలిసి ప్రభుత్వ భూమి అయిన సర్వే నెంబర్ 573 ని కొలతలు వేసి నిగ్గు తెల్చారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 573, విస్తీర్ణం 78 సెట్లు ప్రస్తుతం నిషేదిత జాబితాలో ఉన్నది. ఈ భూమిని అమ్మాలన్నా, కొనాలన్నా జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి అని సూచించారు. ప్రస్తుతం ఈ భూమిలో ఇల్లు లేనివారికి, అంగన్వాడీ భవనాలకు, ప్రభుత్వ భవనాలకు వశం చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ప్రభంజన్ రెడ్డి, సర్వేయర్ ఉపేంద్ర, విఆర్ఓ నాగ రాణి, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మండల పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ మండలం మందలపల్లి పంచాయతీలో అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మండల ప్రధాన కార్యదర్శి & మాజీ సర్పంచ్ డి. శ్రీనాథ్ మూర్తి స్థానిక సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప ఎంపీడీవో రామారావు మండలం లో నుంచి వచ్చిన అయ్యప్ప స్వాములు చిత్రశేఖర్,క్లస్టర్ ఇంచార్జ రాజు,స్థానిక నాయకులు,కార్యకర్తలు, అయ్యప్ప స్వాములు కుటుంబ సభ్యులు,మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో

### విధులు పట్ల అలసత్వం ఇస్తే చర్యలు తప్పవు

### డివై ఎంపీడీవో హాజావలి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని దొన్నికోట, పులగంపల్లి గ్రామ సచివాలయాల ను డిప్యూటీ ఎంపీడీవో హాజావలి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులు పరిశీలన, సిబ్బంది పనితీరు, హాజరు పట్టికను ఇన్నైడ్ ఫ్యామిలీ సర్వే విషయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కుటుంబ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కుటుంబ సర్వేలో లబ్ధిదారుల ఇంటి వద్దకు సచివాలయ సిబ్బంది వెళ్లి తప్పనిసరిగా కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని విషయాలను తెలియజేసి సర్వేను కుటుంబ సభ్యుల కేవైసీను నిర్వహించాలని తెలియ జేశారు. కార్యక్రమంలో ఆ గ్రామాల సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## నల్లమాడ సి.ఐ.గా శ్రీనివాసులు



**నల్లమాడ, మేజర్ న్యూస్:** నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పుట్టపర్తి డి.సి.ఆర్. ఆఫీసులో పనిచేస్తున్న శ్రీనివాసులను నల్లమాడ సర్కిల్ సిఐ. గా నియ మించడం జరిగింది. నల్లమాడ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న సీ.ఐ నరేందర్ రెడ్డిని పుట్టపర్తి డి. సి. ఆర్. ఆఫీస్ కు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నూతన సీఐ శ్రీనివా సులు బాధ్యతల చేపట్టారు. సీఐకి పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

### పలు కార్యక్రమాల్లో పాల్గొన్న
## మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకు ముందు ఓడి చెరువు మండల కేంద్రంలో చిన్ని కృష్ణ స్వీట్ స్టాల్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం అమడగూరు, ఒడి చెరువు మండలాల టీడీపీ నాయకులతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ బలోపేతం,స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం క్షేత్ర స్థాయిలో సమిష్టిగా మూడు పార్టీల కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అభివృద్ధి పనులను చేపట్టిందని గుర్తు చేశారు. గత వైసీపీ పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. గ్రామాల్లో కనీసం వీదిలైట్లు కూడా వేయలేకపోయారని గుర్తు చేశారు. 2026 లో స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరాలని అందుకు ప్రజలకు తగిన విధంగా కష్టపడి పని చేయాలని కోరారు. అనంతరం రామయ్య పేట గీతా మందిరం వద్ద నూతన బోరు ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందు ఓడి చెరువు బీసీ కాలనీలో మృతి చెందిన టిడిపి కార్యకర్త రామాంజనేయులు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన సతీమణి జ్యోతిని వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఓదార్చారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మృతురాలు సతీమణి జ్యోతికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఓడిసి లో వెన్నెముకకు చికిత్స చేయించుకున్న ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి సోదరుడు పిట్టా ప్రభాకర్ రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థి తిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితం పొందాలని మాజీ మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, స్వీట్ స్టాల్ నిర్వహకులు జగదీశ్వర్ రెడ్డి, సున్నం సర్పంచ్ కుమారుడు నాగేంద్ర , మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు నిజాం కంచి సురేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయానికి వచ్చే సర్వీసులకు పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**
**పోతుకుంట గ్రామ సచివాలయం తనిఖీ**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ సచివాలయానికి వచ్చే సర్వీసులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సచివాలయ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ధర్మవరం మండల పరిధిలోని పోతుకుంట గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, వివిధ సంక్షేమ పథకాల ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తహసిల్దార్, సురేష్ కుమార్,ఎంపిడిఓ సాయి మనోహర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే వీఆర్వో, విఎస్ లపై శాఖ పరంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్**



ధర్మవరం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తనిఖీ అనంతరం కార్యాలయ సిబ్బందితో రెవెన్యూ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించి... భూ సమస్యల పరిష్కారం, దరఖాస్తుల పెండింగ్ తగ్గింపు, సేవల వేగవంతీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన విధివిధానాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై తక్షణమే చర్యలు తీసుకుని క్రమశిక్షణా చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, తాసిల్దారు సురేష్,వీఆర్వో, వి ఎస్, డిజిటల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం కోసం ప్రాణత్యాగం చేసిన వీర్ బాలలు నేటి తరానికి ఆదర్శం

**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

శ్రీ సత్య సాయి ప్రతినిధి డిసెంబర్ 26 మేజర్ న్యూస్ చరిత్రలోనే అత్యంత సహసోపేతమైన ఆత్మత్యాగానికి ప్రతీకగా నిలిచిన 'వీర్ బాల్ దివస్' కార్యక్రమాన్ని పట్టణంలోని మున్సిపల్ ఎస్పీసీఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ గురు గోబింద్ సింగ్ జీ సాహిబ్జాదాలైన బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేహ్ సింగ్ లు అత్యంత చిన్న వయసులోనే ముఘల్ పాలకులు చేసిన అమానుష ఒత్తిళ్లను ధిక్కరించి, మతాంతరం చేయకుండా ధర్మం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన వారి ధైర్యం ప్రపంచ చరిత్రలోనే అరుదైనదని తెలిపారు. ప్రాణాలను కాపాడుకోవడం కంటే ధర్మాన్ని కాపాడుకోవడమే గొప్పదని వారు తమ ఆచరణతో చూపించారని అన్నారు. అత్యంత కఠిన పరిస్థితుల్లోనూ భయానికి తావు ఇవ్వకుండా సత్యం, న్యాయం, ధర్మం వైపు నిలబడి వీర్ బాలలు చూపిన సాహసం భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతుందని



తెలిపారు. వారి త్యాగం కేవలం ఒక చారిత్రక ఘట్టం మాత్రమే కాకుండా, ప్రతి భారతీయుడి హృదయంలో దేశభక్తి, ధైర్యం, త్యాగ భావనను నాటే శాశ్వత ఆదర్శమని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆదినారాయణ, విజయ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, తాడిమర్రి మండల అధ్యక్షులు దేవర రాము, చంద్రమౌళి, మైనార్టీ నాయకులు నబి రసూల్, బోయ నరసింహులు, వడ్డే శీనా, జింకా ప్రవీణ్, నాగభూషణ, శారదమ్మ, బీరే విజయలక్ష్మి, సాకే రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతను సృష్టిస్తే చర్యలు తప్పవు..

**ఫర్టిలైజర్ షాపులు తనిఖీ చేసిన ఆర్డీవో**



రామగిరి మేజర్ న్యూస్: రైతులకు సకాలంలో యూరియాను అందించాలనీ యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు అని రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ ఫర్టిలైజర్ షాపు యజమానులను హెచ్చరించారు. శుక్రవారం రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మా నాయక్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు కుంటిమద్ది గ్రామంలో ఉన్న అమ్మ ఫర్టిలైజర్స్, దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా రైతులకు సకాలంలో యూరియాను అందించాలనీ యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. .అలాగే పోలేపల్లి గ్రామంలో రబీ సీజన్ కు సంబంధించి ఈ పంట నమోదు చేస్తున్నటువంటి రైతులను అక్కడ పరిశీలించి తప్పనిసరిగా అందరూ ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దారు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ వీఆర్వోలు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ శతజయంతి ఉత్సవాలు



**తాడిమర్రి మేజర్ న్యూస్** : మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కంతం కాటమయ్య ఆధ్వర్యంలో సీపీఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడిమర్రి మండల కార్యదర్శి బీకే లక్ష్మీనారాయణ, మండల సహాయ కార్యదర్శులు మంజుల దాసన్న, పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటం నుంచి రైతులు, కార్మికులు, పేదల హక్కుల సాధన వరకు సీపీఐ చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు సాకే పోతలయ్య, రైతు సంఘం నాయకులు బిషాని నాగభూషణ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శివయ్య పాల్గొన్నారు. బత్తలపల్లి మండలం రైతు సంఘం నాయకులు రాందాస్, గుజ్జల రాములు, గుజ్జల లక్ష్మీనారాయణ, మల్లేశ్వరి, రాజేశ్వరి, బాలనారమ్మ దేవి తదితరులు హాజరయ్యారు. దాదాపు 20 మందికి పైగా సీపీఐ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో సీపీఐ శతజయంతి ఉత్సవాలను మండల వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు

# పశువైద్య అధికారిపై సర్పంచ్ ధ్వజం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పశు వైద్య అధికారి తీరుపై గడ్డంతండా సర్పంచ్ వాసు నాయక్ ధ్వజమెత్తారు. శుక్రవారం నాడు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి మండల స్థాయి ప్రజా ప్రతిని ధులు, అధికారులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలను శాఖల వారీగా వివరిస్తున్న నేపథ్యంలో పశువైద్య అధికారి తీరుపై సర్పంచ్ వాసు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో పశువులకు వ్యాధి సోకిందని జ్వరంతో ఆవులు అలాడిపోతున్నాయని ఆవులకు వైద్యం చేయాలని స్థానిక పశువైద్య అధికారికి అనేకసార్లు విన్నవించిన ఫలితం లేదని కనీసం పశువైద్య అధికారి తన సిబ్బందిని కూడా పంపించలేదని దీంతో వ్యాధి బారిన పడ్డ తమ ఆవులు మృత్యువాత పడ్డాయని దీనికి బాధ్యత ఎవరూ వహిస్తారని సర్పంచ్ వాసు నాయక్ పశువైద్య అధికారిని నీలాదీశారు. తాము పేదవాళ్లమని తనకు పాడి ఆవులు కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేని నాకు సామాజిక సేవకుడు శంకర్ లాల్ నాయక్ ఆర్థిక సహాయంతో తనకు పాడి ఆవులు దానంగా ఇచ్చారని ఒక్కొక్క పాడి ఆవు ధర 70 వేల రూపాయలు పెట్టి తన కుటుంబం జీవనోపాది కోసం దానంగా ఇచ్చిన పాడి అవులు వ్యాధి బారిన పడి వైద్య సేవలు అందక మృతి చెందాయని సర్పంచ్ వాసు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎంపిపి ప్రమీల మూర్తి కల్పించుకుంటూ పశు వైద్య అధికారులకు ప్రభుత్వం జీతాలు ఇస్తుంది కదా అలాంటప్పుడు రైతులతో లంచాలు ఎందుకు డిమాండ్ చేస్తారు అంటూ ఆమె మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కమల బాయ్, హస్త కళలా డైరెక్టర్ సోము శేఖర్, సర్పంచులు సువర్ణ అశ్వర్థ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా కార్యదర్శి బోయ నరేష్కు ముస్లిం మైనార్టీల ఘన సన్మానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇటీవల విడుదల చేసిన పార్లమెంట్ జిల్లా కమిటీలలో భాగంగా హిందూపురం పార్లమెంట్ జిల్లా కార్యదర్శిగా మాజీ సర్పంచ్ బోయ నరేష్ కుమార్ ను నియమించడంతో ముస్లిం మైనార్టీలు శుక్రవారం ఆయన స్వగృహంలో ఘనంగా పూలమాలలు శాలువాలతో సత్కరించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, డైరెక్టర్ నబీరసూల్, డీపీ సలీమ్, కలీమ్ ఖాన్, డీపీ రియాజ్, అన్వర్ సాబ్, బాబా ఫక్రుద్దీన్, సిరాజ్,బాబు, అగవలి, పిల్లూ ఫకృద్దీన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : నరసింహమూర్తి

తాడిమర్రి మేజర్ న్యూస్ ;-మండలం పుల్లంపల్లిలో దళితులపై జరిగిన దాడి శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి అన్నారు. దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు

## స్వామిత్వ పథకంపై గ్రామ సభ

**భూ యజమానులకు ఆస్తి హక్కుల భరోసా అధికారులు**



తాడిమర్రి మేజర్ న్యూస్ :- గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ఆస్తి హక్కుల భరోసా కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వామిత్వ పథకంపై తాడిమర్రి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో వెంకట రంగారావు, డివై ఎంపీడీవో విజయ్ శేఖర్ నాయుడు, తాసిల్దార్ భాస్కర్ రెడ్డి ,ఏపీవో అనిల్ కుమార్ గ్రామ సభను విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, డ్రోన్ సర్వే ద్వారా గ్రామంలోని నివాస భూముల కొలతలు ఖచ్చితంగా నమోదు చేసి, ప్రతి అర్హ కుటుంబానికి ఆస్తి కార్డులు అందజేస్తామని తెలిపారు. గ్రామ సభలో తహసీల్దార్ మాట్లాడుతూ, స్వామిత్వ పథకం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, ప్రజలు తమ ఆస్తులపై పూర్తి హక్కులతో ముందుకు సాగవచ్చని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి రిజ్వాన్ బేగం మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఇంటిని సర్వే పరిధిలోకి తీసుకువచ్చామని, పారదర్శకంగా ప్రక్రియను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు., ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ముంటి మడుగు హర్షవర్ధన్, అల్లే పక్కిరా రెడ్డి, మురళి గణేష్ , పాపా నాయుడు, దాసరి నగేష్, నాగేంద్ర , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాజేసిన
# విఆర్ఓ పై చర్యలు తీసుకోవాలి

### – ఎమ్మెల్యే శ్రావణికి గ్రామస్తుల వినతి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జంతులూరులో సర్వేనెంబర్ 276లో ప్రభుత్వ భూమిని విఆర్ఓ కుమారస్వామి భార్య పేరుతో ఎక్కించుకున్నాడని చర్యలు తీసుకోవాలని జంతలూరు గ్రామస్తులు ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కి వినతిపత్రం ఇచ్చారు. దళితులకు ఇచ్చిన ఈ భూమిని 2023లో అప్పటి వీఆర్వో గా ఉన్న కుమారస్వామి అధికార దుర్వినియోగానికి పాల్పడి భార్య విజయ లలిత పేరుతో ఎక్కించుకొని బదిలి అయ్యాడన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ భూమిని మీకే ఇల్ల పట్టాలకి మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. అక్కడికక్కడే ఆర్డిఓ తో మాట్లాడి ఈ భూమి విషయంపై ఆరా తీశారు. కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లి ఇళ్ల పట్టాలు మశీజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జంతలూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.19,55,401 ల చెక్కులను ఎమ్మెల్యే బండారుశ్రావణి శ్రీ శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు ఎప్పుడు కూటమి ప్రభుత్వం అండగానే ఉంటుందని తెలిపారు.

## కాలం చెల్లిన మందులతో ఆర్ఎంపీ వైద్యం

### ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఓ ప్రథమ చికిత్స కేంద్రం లో కాలం చెల్లిన మందులతో ఓ వ్యక్తికి చికిత్స చేయడంతో వైద్యం వికటించి బెంగళూరులోని సెయింట్ జాన్స్ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్న సంఘటన మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే .. ద్విచక్ర వాహనాల మెకానిక్ రామ చంద్ర పనిచేసుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నాడు. వారం రోజుల క్రితం చలి, జ్వరంతో బాధపడుతూ బాలాజీ ప్రథమ చికిత్స కేంద్రానికి వెళ్లారు. అక్కడ ఏ మందు ఇచ్చారో తెలియదు కానీ రోగికి కాలం చెల్లిన మందు తో రివర్స్ అయ్యి కోమా లోకి వెళ్లినట్టు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే దాదాపు రూ.5 లక్షల పైగా ఖర్చు అయినట్టు కుటుంబ సభ్యుల నుండి వినిపిస్తున్నాయి. మండలం లో కొంతమంది ఆర్ఎంపీలు సూది మందులు వేయకూడదని ప్రభుత్వం నుంచి నిబంధన ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ రోగులకు సూది మందు ఇస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. బాలాజీ క్లినిక్ పై ఉన్నతాధికారులు పరిశీలించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై డీఎంహెచ్ ఓ ఫైరోజా బేగం ను వివరణ అడగగా.. విచారణ అధికారిగా డివిజన్ లెవెల్ మెడికల్ ఆఫీసర్ పంపి విచారణ చేపడతాం నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆలయ ఆవరణలో గ్రానైట్ బండల పరుపు



**సోమందేపల్లి , మేజర్ న్యూస్:** సోమందేపల్లి మండలం లోని పాపిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ సంజీవరాయుడి ఆలయ ముందు భాగంలో పాత బండలను తొలగించి నూతనంగా గ్రానైట్ బండలు పరుపును ఏర్పాటు చేస్తున్నట్లు అర్చకులు తెలిపారు. పెనుగొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి కుమారులు గుడిపల్లి సజ్జగంటి రంగనాథ స్వామి ఆలయ ధర్మకర్త, పెనుకొండ నియోజకవర్గం సీనియర్ వైసీపీ నాయకులు రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఆలయంలో గ్రానైట్ బండల పరుపు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సంజీవ రాయుడు దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కుమారులకు ధన్యవాదాలు తెలిపారు.

## యువత నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే..
# మెరుగైన ఉద్యోగ అవకాశాలు

### – ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కళాశాల జాబ్ మేళాలో అర్బన్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

### జాబ్ మేళాకు 185 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**అనంతపురం మేజర్ న్యూస్ :** యువత నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే.. మెరుగైన ఉద్యోగాల అవకాశాలు వరిస్తాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ పి పి ఎస్ డి సి) ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో జాబ్ మేళాను నిర్వహించారు. ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ హాజరై జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. విద్యార్థులు తమ విద్యతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి



అధికారి పి.వి. ప్రతాప రెడ్డి , పి.వి. రమణారెడ్డి (ప్రెసిడెంట్),కళాశాల సెక్రటరీ కె. నిర్మలమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ సరిత, డా. కె.పి. వెంకటేశ్వరరావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జాబ్ మేళాకు మొత్తం 385 మంది విద్యార్థులు హాజరుకాగా, వివిధ కంపెనీల ప్రతినిధుల ద్వారా నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో 185 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళా విద్యార్థులకు ఉపాధి దిశగా మార్గదర్శకంగా నిలిచిందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఏపీ ఎస్ ఎస్ డి సి అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది , కంపెనీల ప్రతినిధులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే లోకోమోటివ్ షెడ్‌లలో తనిఖీలు నిర్వహిస్తున్న డి ఆర్ ఎం సి ఎస్ గుప్తా

### ప్రయాణీకుల భద్రతను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో పనిచేయండి..



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ప్రయాణీకుల భద్రతను దృష్టిలోఉంచుకొని డీజిల్ , విద్యుత్ లోకో షెడ్ సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేయాలని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లులోని డీజిల్,విద్యుత్ లోకోమోటివ్ షెడ్ లలో శుక్రవారం ఆయన, అదనపు డి ఆర్ ఎం సుధాకర్, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి షెడ్ లలో విస్తృత తనిఖీలు చేశారు. డీజిల్,విద్యుత్ షెడ్ లలో లోకోమోటివ్ ఇంజన్ ల వివరాలు,కార్మికులవివరాలను,రోజువారిగా మరమ్మతుల నిమిత్తం షెడ్ లకు వచ్చే ఇన్ పుట్, ఔట్ పుట్ ఇంజన్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. లోకోమోటివ్ ల నిర్వహణ కార్యకలాపాలు, పనితీరును ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా షెడ్‌లో జరుగుతున్న లోకోమోటివ్ ఇంజన్ ల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, ఆపరేషన్ సామర్థ్యం, మౌలిక సదుపాయాలపై సమగ్రంగా సమీక్షించారు. లోకోమోటివ్‌ల పనితీరు మరింత మెరుగుపడేలా అవసరమైన సూచనలు ఇవ్వడంతోపాటు, ప్రయాణికులభద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. తనిఖీ కార్యక్రమంలో సీనియర్ డిఇఇ సి.వీరయ్య, సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, అధికారులు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర బాల దివస్ విద్యార్థులకు
# వీరత్వం, త్యాగాలపై అవగాహన

**తాడిమర్రి మేజర్ న్యూస్ :-** మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వీర బాల దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు, రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. అని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రామ్మోహన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మంత్రిగారి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కగ్గోలు హరీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే దేశం కోసం, ధర్మం కోసం ప్రాణత్యాగానికి సిద్ధమై, మొగలుల చేతుల్లో సజీవ సమాధి కావింపబడిన సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ మహారాజు వారి వీర పుత్రులు ఫతే సింగ్, జొరవర్ సింగ్ చేసిన త్యాగాలు భారత చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ధైర్యం, సాహసం, పరాక్రమం నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, కష్టకాలంలో కూడా ధర్మ మార్గాన్ని



విడువకుండా నిలబడిన వారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. వీర బాల దివస్‌ను జరుపుకోవడం ద్వారా దేశభక్తి, నైతిక విలువలు, ధైర్యసాహసాలు యువతలో పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వీర బాలల త్యాగాలపై వివరంగా అవగాహన కల్పించడంతో పాటు, దేశం కోసం సేవ చేయాలనే భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి అమానుషం

**లేపాక్షి మేజర్ న్యూస్:-** బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన ఘటన పై లేపాక్షిలో చత్రపతి శివాజీ యువసేన, విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు నంది విగ్రహం నుండి లేపాక్షి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బంగ్లాదేశ్ డౌన్ డౌన్ నినాదాలు చేశారు. అదేవిధంగా బంగ్లాదేశ్ ప్రధానమంత్రి దిష్టిబొమ్మను కూడా దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, లోకేష్, మూర్తి, ఆదిమూర్తి, పవన్, ఈశ్వర్, రాజు, అంజి, అనిల్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి..



**లేపాక్షి మేజర్ న్యూస్:-** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి కిరణ్మయి మాధవ సందర్శించారు ఈ సందర్భంగా తహసిల్దార్ సౌజన్య లక్ష్మి బొకే ఇచ్చి స్వాగతం ఆ తర్వాత ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేలాడే స్తంభం, సీతాదేవి పాదం, అర్థాంతంగా ఆగిన కళ్యాణమండపం, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, తదితర వాటిని చూసి వారు తన్మయత్వం చెందారు ఆ తర్వాత ఆలయంలోని దేవతమూర్తులకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు, చివరగా ఆలయ మర్యాదలతో వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కుమార్ రెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి నరసింహ రాజు, ఈవో నరసింహమూర్తి, ఆర్ఐ ప్రమీల, ఎస్సై నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జమ్మానిపల్లిలో సుబ్రహ్మణ్య షష్ఠి సందర్బంగా వనభోజనాలు

**మడకశిర రూరల్ న్యూస్:** సుబ్రహ్మణ్య సృష్టి పండుగ సందర్భంగా ఉపవాస దీక్షతో నియమ నిష్ఠలతో నాగులకు పూజలు జరిపి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహళ్లి పంచాయితీ జమ్మానిపల్లి గ్రామంలో పురాతన కాలం నుండి ఆనవాయితిగా నిర్వహిస్తున్న పురాతన పద్ధతుల్లో ఉదయం నుండి ఉపవాసంతో ఉండి గ్రామ సమీపాలలో గల అటవీ ప్రాంతంలోని పంట పోలాలలో మరియు బోరు బావులు వంక గట్ల వద్దకు వెళ్లి అక్కడే వంటలు వండుకుని ఉపవాస దీక్ష ను విరమించారు.

## ఐసిడిఎస్ శాఖపై
# సమీక్ష నిర్వహించిన కలెక్టర్





**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్...**జిల్లాలో వచ్చే 6 నెలల్లో వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలు, అతి తక్కువ బరువు ఉన్నవారు ఎవరూ ఉండరాదని, పిల్లలందరి ఆరోగ్యం మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ (ఐసిడిఎస్)పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐసిడిఎస్ పరిధిలో జిల్లాలో అంగన్వాడి కార్యకర్తలు 37, సహాయకులు 81 ఖాళీల భర్తీ చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వడం జరగగా, నిబంధనల మేరకు వాటి భర్తీకి తగు చర్యలు తీసుకోవాలన్నారు. వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లల కేసుల నంబర్ల నమోదులో ఎలాంటి తప్పు చేయరాదన్నారు. వయసుకు తగ్గ ఎత్తు లేని పిల్లలు, అతి తక్కువ బరువు ఉన్నవారి ఇంటి పక్కనే బాగా ఆరోగ్యంగా ఉన్న తల్లి, పిల్లలను గుర్తించాలని, వారిద్దరిని కలిపి మాట్లాడించాలని, పక్కనున్న వారితో మాట్లాడితే వారి ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలను వ్యక్తిగతంగా చూడాలని, దానిని కొనసాగించాలన్నారు. సిడిపిఓలు వారి పరిధిలో రోజువారిగా మానిటర్ బాగా చేయాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి ఉద్యోగులతో నిత్యం మానిటర్ చేయాలని, లేకపోతే సీడీపీఓలు, సూపర్వైజర్లపై చర్యలు తీసుకుంటామని, ఇందులో ఎలాంటి దయాదాక్షిణ్యం చూపించమన్నారు. ఆయా కేసులకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని, లేకపోతే చర్యలు తప్పవన్నారు. టిహెచ్ఆర్ డిస్ట్రిబ్యూషన్ లో లోటుపాట్లు లేకుండా సకాలంలో కిట్స్, పాలు మరియు గుడ్లు, అన్ని వంద శాతం సరపరా చేయాలని కాంట్రాక్టర్ ని మరియు డిఎస్ఓని ఆదేశించారు. బాలసంజీవని కిట్లను సక్రమంగా అందించకపోతే ఫెనాల్టీలు వేయాలన్నారు.- అనంతరం బాల్య వివాహాల నిర్మూలనకు వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా రూపొందించిన "బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్" అనే పోస్టర్ ను, అనంతపురం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో భారత్ బాలశక్తి ఏ 2047, "వీర్ బాల్ దివస్" 2025 వేడుకలకు సంబంధించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# న్యూ ఇయర్ పేరుతో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు..

-పోలీస్ వ్యవస్థ నిబంధనలు ప్రజలు పాటించాలి
-రేపటి నుంచి న్యూ ఇయర్ వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్
- డీఎస్పీ రవిబాబు



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : న్యూ ఇయర్ పేరుతో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తూ, హద్దులు మీరితే కఠిన చర్యలు తప్పవని కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు హెచ్చరించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు రేపటి నుంచి న్యూ ఇయర్ వరకు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను అమలు పరుస్తున్నామని, న్యూ ఇయర్ అంటూ రోడ్లపై కొచ్చి, మద్యం సేవించడం, ద్విచక్ర వాహనాలు పట్టణంలో తిప్పడం, మద్యం సేవించి, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ వ్యవస్థ నిబంధనలను ప్రజలు తూచా తప్పక పాటించాలని, డిసెంబర్ 31 తేదీన ఉదయం 10 నుండి సాయంత్రం 9 గంటలకు హోటల్స్, రెస్టారెంట్స్, డాబాలు, మద్యం దుకాణాలు, మూసివేయాలన్నారు. మద్యం సేవించి రోడ్లపై వాహనాలపై పట్టణంలో యువకులు తిరుగుతూ కనిపిస్తే కేసులు పెడతామని డీఎస్పీ రవిబాబు హెచ్చరించారు. కళ్యాణదుర్గం పోలీస్ డివిజన్ పరిధిలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లకు, తావు లేకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామని డీఎస్పీ పేర్కొన్నారు. న్యూ ఇయర్ అంటూ యువకులు విచ్చలవిడిగా మద్యం సేవించి, వాహనాలు నడుపుతూ, మీ అమూల్యమైన ప్రాణాల ను పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ఈ విషయాన్ని ప్రజలు యువకులు గమనించి పోలీసు వ్యవస్థ ఇచ్చిన నిబంధనలను ప్రజలందరూ పాటించాలని డిఎస్పి రవిబాబు విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో బాలల
# ఆరోగ్యానికి సంపూర్ణ సంరక్షణ

డీఎంహెచ్వో డా. ఈ.బి. దేవి



అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 26జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్కే) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఈ.బి. దేవి తెలిపారు. డీఎంహెచ్వో డా. ఈ.బి. దేవి ఆధ్వర్యంలో, ఆర్బీఎస్కే ఇన్ఛార్జ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (ఎన్సీడీ) డా. విష్ణుమూర్తి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా సమర్థవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 2,302 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వీటిలోని 2,04,206 మంది పిల్లలకు గాను 1,86,884 మంది పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే జిల్లాలోని 1,741 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 2,36,763 మంది విద్యార్థులకు గాను 1,56,836 మంది విద్యార్థులకు ఆరోగ్య స్క్రీనింగ్ పూర్తయ్యిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చే లోపాలు, బాల్యంలో వచ్చే వ్యాధులు, పోషకాహార లోపాలు, ఎదుగుదల లోపాలు (4డీలు) కలిపి ఇప్పటి వరకు మొత్తం 1,257 కేసులను గుర్తించామని డా. ఈ.బి. దేవి తెలిపారు. గుర్తించిన పిల్లలందరినీ స్క్రీనింగ్ అనంతరం ఆర్బీఎస్కే డీఈఐసీ ఓపీ నంబర్ 99 ద్వారా నమోదు చేసి, అవసరమైన వారికి సంపూర్ణంగా చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ఆర్బీఎస్కే చైల్డ్ ట్రాన్స్పోర్ట్ వాహన సేవల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి పిల్లలను డీఈఐసీ కేంద్రానికి సురక్షితంగా తీసుకువచ్చి, చికిత్స పూర్తైన అనంతరం వారివారి గ్రామాలకు ఉచితంగా తిరిగి చేరవేయడం జరుగుతోందని వివరించారు. ఈ రవాణా సౌకర్యం వల్ల తల్లిదండ్రులకు ఎలాంటి ఖర్చు లేకుండా పిల్లలకు నిరంతర వైద్య సేవలు అందుతున్నాయన్నారు. స్క్రీనింగ్లో ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డీఈఐసీ) ద్వారా నిరంతర పర్యవేక్షణలో ఉంచి చికిత్సలు కొనసాగిస్తున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రుల అప్రమత్తత ఎంతో కీలకమని డా. ఈ.బి. దేవి తెలిపారు. ఆర్బీఎస్కే బృందం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా
# సమస్యల పరిష్కారానికి కృషి

కలెక్టర్ శ్యాం ప్రసాద్



పుట్టపర్తి.మేజర్ న్యూస్: - దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, జిల్లాలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ఇచ్చే ప్రాధాన్యతలో భాగంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడిందనీ, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన దివ్యాంగుల వినతులను స్వీకరించారు. కలెక్టర్ దివ్యాంగుల వద్దకే వెళ్లి, వారి సమస్యలను సావధానంగా ఆలకించి, అర్జీలను స్వీకరించారు. కొన్నిటిని అప్పటికప్పుడే మంజూరు చేయగా, మరికొన్నింటిని తదుపరి చర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ చేపట్టి, అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉందని, వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా ఇకపై ప్రతి నెల నాలుగో శుక్రవారం దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వీల్ చైర్ అవసరమైన వారికి అప్పటికప్పుడు వీల్ చైర్ అందజేశారు. ఇంటి మంజూరు కోసం అందిన దరఖాస్తులను సంబంధిత ఎంపీడీవో మరియు హౌసింగ్ అధికారులకు ఎండార్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్లను మంజూరు చేయగానే అర్హులైన అందరికీ పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. 156 దరఖాస్తులు స్వీకరించగా ఇందులోపెన్షన్లకు 137,వీల్చైర్లకు 2,ఇళ్ల స్థలాలకు 5,ఉద్యోగాలకు 7,రూ.15,000 ప్రత్యేక పెన్షన్కు 5 దరఖాస్తులు వచ్చాయి.

## నేడు కరి బసవ రాజేంద్ర
# స్వాముల పుణ్యారాధన

గవిమఠం సహాయ కమిషనర్ కె రాణి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం సింహాసనాదీశ్వరులు మొదటి పీఠాధిపతి శ్రీ జగద్గురు కరిబసవ రాజేంద్ర మహాస్వముల కృపతో ఏడవ పీఠాధిపతి శ్రీకరిబసవ రాజేంద్ర మహాస్వాముల 34వ పుణ్యారాధన పూజా కార్యక్రమం జరగనున్నట్లు గవి మట్టం సహాయ కమిషనర్, మేనేజర్ కె. రాణి తెలిపారు. శుక్రవారం సహాయ కమిషనర్ కే రాణి పుణ్యారాధన వివరాలను విలేకరులకు వెల్లడించారు. గవి మఠం ఎనిమిదవ పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు మహా కృతవు జరగనున్నట్లు చెప్పారు. 2025 డిసెంబర్ 27 శనివారం ఉదయం తొమ్మిది నుంచి 10.30 గంటల వరకు గణపతి పూజ, రుద్రాభిషేకం జరుగునని తెలిపారు. తదుపరి భక్తులకు మహాత్ముల వారి దివ్య ఆధ్యాత్మిక సందేశ బోధనల ఉపదేశం ఉండునని చెప్పారు. తదుపరి భక్తులకు మహాగణారాధన ( అన్నదానం ) జరగనున్నట్లు వెల్లడించారు.

## నయన మనోహరం..
# అమ్మవారికి వెండి పుష్పాలంకరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం రెండవ రోడ్డు చివర గల హెచ్ఎల్సీ కాలనీ లో వెలసిన శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆలయంలో పుష్య మాసం శుక్రవారం లో పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో ఉదయం విశేష పూజలు అభిషేకాలను నిర్వహించారు. 108 వెండి 8 కమలాలతో కూడిన పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. సాయంత్రం అమ్మవారి కీర్తనలు భజనలతో ప్రాంతం ఆధ్యాత్మికత సంతరించుకుంది. మహా మంగళహారతి అనంతరం భక్త జనులకు ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం విజయకుమార్ తెలిపారు.

# సాహసంతో ముందుకెళ్తే ప్రతి బాలుడికీ జాతీయ గుర్తింపు సాధ్యం

**జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ధైర్యంసాహసంతో ముందుకెళ్తే ప్రతి బాలుడికీ జాతీయ గుర్తింపు సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీర బాల్ దివాస్ కార్యక్రమాన్ని శుక్రవారం పుట్టపర్తి పట్టణ సమీపంలోని చిన్నపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. గతంలో వీరులు, వీర వనితల గురించి మాత్రమే మనం వినేవాళ్లమని, అయితే 2022 నుంచి భారత ప్రభుత్వం ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డును ప్రారంభించి, అసాధారణ ధైర్యసాహసాలు, సేవా కార్యక్రమాలు చేసిన బాలలను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతి బాలుడు తనకు ఆసక్తి ఉన్న రంగంలో కృషి చేస్తే, ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డు పొందేందుకు అర్హుడవుతాడన్నారు. 2024 సంవత్సరానికి గాను శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన బాలుడు రాగి సూర్య ప్రసాద్ రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు అందుకోవడం జిల్లాకు గర్వకారణమన్నారు. కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన అసాధారణ సాహసానికి ఈ అవార్డు లభించిందన్నారు. రాగి సూర్య ప్రసాద్ ఏపీఆర్ఎస్ రెసిడెన్షియల్ స్కూల్, కొడిగినహల్లిలో విద్యనభ్యసిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత రాగి సూర్య ప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. చిన్నపల్లి హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలలో ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# హామీలు అమలు చేయడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలం..

**-ఘనంగా సిపిఐ శత జయంతి వేడుకలు.**
**-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు.**



ధర్మవరం టౌన్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్;; ఎన్నికలలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో సిపిఐ శతజయంతి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలను పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణం లో నేతన్న విగ్రహం దగ్గర పట్టణ కార్యదర్శి పులశెట్టి రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు విచ్చేసి సిపిఐ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం 100 సంవత్సరాల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రాకముందే 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా పని చేసిందని గుర్తు చేశారు. భారత దేశ స్వతంత్ర ఉద్యమంలో అగ్ర బాగానే ఉండి పోరాటం చేసిన పార్టీ సీపీఐ అని తెలిపారు.దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు సాగించి భారతదేశంలోని ప్రధాన పోరాట పాత్ర కమ్యూనిస్టు పార్టీదని కొనియాడారు. దేశంలో వెట్టి చాకిరికి దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ నాయకత్వమే పోరాడిందన్నారు, ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి వంటి మహాత్మా గాంధీ పేరుతో ఉన్నటువంటి ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టాన్ని తీసుకురావడానికి తప్పు పట్టారు.ఒకవైపు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల పైన విపరీతంగా భారం మోపుతూ నిత్యవసర సరుకులు,పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్రంలో ఉన్నటువంటి వారికి అనేక హామీల వర్షం కురిపించారు కానీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్న వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నారు. .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఖమ్మంలో జనవరి 18న జరిగే శతజయంతి ఉత్సవ వేడుకలో పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపు నిచ్చారు... ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శులు, ఎర్రంశెట్టి రమణ, శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు, వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా,పట్టణ నాయకులు చెన్నంపల్లి శ్రీనివాసులు,శ్రీధర్,విజయభాస్కర్, వెంకటేష్, కొండ, మీటర్ రీడర్స్ నాయకులు దస్తగిరి,ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం నాయకులు, గోవిందరాజు, తాజుద్దీన్,సురేంద్ర, మసూద్, సుబ్బు,మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ,లింగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులు కోటి ఆదినారాయణ మృతి పట్ల హరీష్ బాబు నివాళి

**మంత్రి సత్య కుమార్ యాదవ్ సంతాప సందేశం**



ధర్మవర రూరల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ ధర్మవరం నియోజకవర్గం తిప్పేపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు కోటి ఆదినారాయణ అనారోగ్య కారణాలతో మృతి చెందడం అత్యంత విషాదకరమని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే హరీష్ బాబు శుక్రవారం తిప్పేపల్లి గ్రామానికి వెళ్లి కోటి ఆదినారాయణ భౌతికకాయాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి, కోటి ఆదినారాయణ మరణం భారతీయ జనతా పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు ఫోన్ ద్వారా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారితో కోటి ఆదినారాయణ కుటుంబ సభ్యులను మాట్లాడించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కోటి ఆదినారాయణ మరణ వార్త విని తాను తీవ్రంగా దిగ్భ్రాంతికి లోనయ్యానని, ధర్మవరం వచ్చినప్పుడు తప్పకుండా తిప్పేపల్లి గ్రామానికి వచ్చి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుస్తానని తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పోతుకుంట రాజు, పోతులనాగేపల్లి లక్ష్మీనారాయణ, సోమ్లా నాయక్, పెద్దకోట్ల ఆనంద్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొని కోటి ఆదినారాయణ సేవలను స్మరించుకున్నారు.

# అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని ఊరేగించిన అయ్యప్ప భక్తులు..

రామగిరి మేజర్ న్యూస్: సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని ఊరేగించారు. స్వామివారికి కర్పూర జ్యోతితో హారతిని సమర్పించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని ప్రత్యేక పూలతో అలంకరించి, ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప కీర్తనలతో ఊరేగింపును కొనసాగించారు.

# టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా కేశగాల్ల శ్రీనివాసులు ఎంపిక



ధర్మవరం రూరల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి మీడియా కోఆర్డినేటర్ గా కేశగాల శ్రీనివాసులు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయి. అనంతరం వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎంపిక చేసినందుకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ధర్మవరం నియోజకవర్గం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్కు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు, ధర్మవరం టిడిపి సీనియర్ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో టిడిపి అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని వారు తెలిపారు. నేను పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. తదుపరి తోటి మిత్రులు, టిడిపి అభిమానులు కేశగాల్లా శ్రీనివాసులకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

# ముక్కోటి ఏకాదశి పండుగను విజయవంతం చేయండి..

**అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు.**



ధర్మవరం రూరల్ డిసెంబర్ 26 మేజర్ న్యూస్ పట్టణంలోని బ్రాహ్మణి వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఈనెల 30వ తేదీ ముక్కోటి ఏకాదశి వేడుకలను నిర్వహిస్తున్నట్లు, ఆలయ అడ్హక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ద్వారా వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా పూజలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తాదులకు ఎటువంటి ఔషోకర్యము కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి జనవరి 14వ తేదీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శ్రీ గోదాదేవి వారల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ధర్మారం ఎమ్మెల్యే ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యులు పార్థసారధి, ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవం శాశ్వత దాతల జండా సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 31వ తేదీన వేకువ జామున రెండు గంటలకు ఉత్తర ద్వారా ప్రవేశము, మధ్యాహ్నం రెండున్నర గంటలకు దక్షిణ ద్వారా ప్రవేశం ఉంటుందని తెలిపారు.ఈనెల 31వ తేదీ శ్రీవారి గరుడోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఒక లక్ష రూపాయల నుండి 5వేల రూపాయల వరకు ఇచ్చిన దాతలకు ప్రత్యేక పూజలు కూడా నిర్వహించబడునని తెలిపారు. కావున ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తార్థులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రామగిరి ఎస్సైని కలిసిన కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ కోళ్ల రామమూర్తి..



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన గాజుల శ్రీనాథ్ అనంతపురం జిల్లా బిజెపి కిషన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన తర్వాత తన సొంతం మండలంలోని సబ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రాజు ను శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై కు పూలహారం వేసి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కిషన్ మోర్చా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గాజుల శ్రీనాథ్ బిజెపి అనంతపూర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కోళ్ల రామ్మూర్తిరామగిరి మండలం బిజెపి అధ్యక్షులు చిట్ర శివయ్య, రామగిరి బీజేపీ సీనియర్ నాయకులు కోడి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వీర బాల దివాస్ ను పురస్కరించుకొని బిజెపి నాయకుల ఘన నివాళి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక గోరంట్ల బిజెపి నాయకులు ఆధ్వర్యంలో మండలంలో సిక్కు గురువు గురు గోవింద్ సింగ్ కుమారులైన ఫతేసింగ్, జోరవర్ సింగ్ ల వీరగాథను వీరి గురించి భారత ప్రభుత్వం వీర బాల దివాస్ గా దేశం కోసం ధర్మం కోసం తమ ప్రాణాలను తృణపాయంగా సమర్పించిన వీర పుత్రులు. వారి త్యాగాల గురించి దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ వారి గురించి ప్రతి ఒక్కరికి తెలియాలని వీర బాల దివాస్ గా శుక్రవారం గోరంట్ల పట్టణంలోని బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ నాయకత్వంలో ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. అదేవిధంగా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వీర బాలుల గురించి వారి చరిత్ర గురించి పిల్లలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష బోయ లక్ష్మీనారాయణ, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి మేదర శ్రీనివాసులు, వెంకటాచలం భజంత్రీ శంకర్, కాటేపల్లి నరేష్, వాన వల్ల బాలకృష్ణ జయరాం నాయక్, నరసింహులు, జెకె జగన్, వెంకటేష్, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, పార్వతి బాయ్, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక హక్కులను
# కాపాడుకుందాం

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకొని 101 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ రోజు గుంతకల్లు సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి గోపినాథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్ పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ గారు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి గార్లు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో సిపిఐ పార్టీని స్థాపించడం జరిగిందని, అప్పటికే స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్న కమ్యూనిస్టు గ్రూపులు ఒక్క తాటిపైకి వచ్చి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని సిపిఐ పార్టీగా కొనసాగించారన్నారని అన్నారు. 100 సంవత్సరాలల్లో అనేక పోరాటాలు నిర్వహించి పేద ప్రజలకు కూడు, గూడు అనే నినాదంతో ఎన్నో పోరాటాలు నిర్వహించిందన్నారు, దేశంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీ వారి మాత్రు సంస్థ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పాలన జరుగుతోందన్నారు. దేశంలో మతాలు,కులాలు మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందడమే వారి విధానమన్నారని, ఇప్పటికే



కార్మికుల, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం కూడా వత్తాసు పలుకుతోందని కొనిఆడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఎన్నికల హామీలను విస్మరించిందని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై పోరాటాలకు సిపిఐ సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హామిలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పిసి కుళ్లాయప్ప, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి %వీణ% గౌస్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు యధావు, ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శిలు సురేష్, ఈశ్వరయ్య సీపీఐ పట్టణ కార్యవర్గ సభ్యులు దేవేంద్ర, దాసరి సిన, చిదంబరం, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ఎర్రజెండాకు వందేళ్ళు
## వార్షికోత్సవం నిర్వహించిన సిపిఐ నాయకులు

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** సిపిఐ రాష్టకార్యవర్గ సభ్యులు సి.జాఫర్ పెద్ద వడుగూరు మండల కేంద్రములో తాడిపత్రి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య,మండల కార్యదర్శి వి.వెంకటరాముడుయాదవ్ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, నారాయణ అద్వర్యములో వంద సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఐ రాష్ట కార్య వర్గసభ్యులు సి.జాఫర్ మాట్లాడుతూ, దేశంలో బ్రిటీష్ వలసవాద ప్రతిఘటన మొదలుకొని స్వాతంత్ర్యానంతరం జరిగిన అనేక సంస్కరణల వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పోషించిన పాత్ర అనిర్వచనీయమైంది. దేశంలో సమసమానత్వాన్ని సాధించడం కోసం, కార్మిక వర్గానికి దక్కాల్సిన న్యాయం, శ్రమకు దక్కాల్సిన గౌరవం కోసం అవిశ్రాంతంగా సీపీఐ సాగించిన రాజకీయ కృషి దీనికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంగనాయకులు, హుస్సేన్ పీరా, ఆది నారాయణ, ఓబిరెడ్డి, రంగస్వామి, సుధాకర్ గౌడ్, నాగేంద్ర,అల్లా బకాష్, రామయ్య,కిరణ్,శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రెడ్డి, నారాయణ స్వామి, మల్లికార్జున, ఆదిరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే ధ్యేయంగా
# సిపిఐ పోరాటాలు
### - రూరల్ మండలంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పేదల అభ్యున్నతే ధ్యేయంగా సిపిఐ ఆవిర్భావం నుంచి పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున పేర్కొన్నారు. సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భవ వేడుకలు శుక్రవారం అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రూరల్ మండలంలోని రాచానుపల్లి లో నూతన ఏర్పాటు చేసిన ఆటోనగర్ కాలనీలో సిపిఐ కాలనీలో మండల కార్యదర్శి జి నరేష్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున హాజరై సీపీఐ ఎర్రజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1925లో కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ నాడు దేశ స్వతంత్రం కోసం విరోచిత చిత్ర పోరాటాలు నిర్వహించిందని, స్వాతంత్రం అనంతరం భూసామ్య పెత్తందారులకు వ్యతిరేకంగా, దున్నేవాడిదే భూమి, పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూముల కోసం అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని తెలిపారు. మండలంలోని సోమల దొడ్డి కాలనీలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ, రావి నారాయణరెడ్డి కాలనీలో రాప్తాడు



నియోజకవర్గం కార్యదర్శి రమేష్,ఇంద్రజిత్ గుప్తా నగర్ లో మండల కార్యదర్శి జి నరేష్, నీలం రాజశేఖర్ రెడ్డి కాలనీలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డి, కక్కలపల్లి కాలనీలో సిపిఐ సీనియర్ నాయకులు పోతులయ్య,ధర్మ బిక్షం కాలనీలో మండల సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్,సిపిఐ కాలనీలో సీనియర్ నాయకులు శ్రీకాంత్,వి కె నగర్ లో ఏఐవైఎఫ్ రాప్తాడు కార్యదర్శి ధనుంజయ, ఆకుతోటపల్లి శాఖ లో గిరిజన సమీక రాష్ట్ర కార్యదర్శి వై ఎల్ రామాంజనేయులు,పూలకుంట శాఖలో రైతు సంఘం జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి వన్నారెడ్డి, కందుకూరు గ్రామంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున,కృష్ణం రెడ్డి పల్లి గ్రామంలో శాఖ కార్యదర్శి రామాంజనేయులు, కృష్ణం రెడ్డి పల్లి క్రాస్ శాఖ లో సిపిఐ సీనియర్ నాయకులు నగేష్ సిపిఐ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి సహకరించండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ ఇన్చార్జి పంచాయతీ అభివృద్ధి అధికారి గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సర్దార్ వలిని శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఎడపల్లి మంజు ఆధ్వర్యంలో బి ఎన్ ఆర్ కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారికి శాలువా కప్పి సన్మానించారు. బిఎన్ఆర్ కాలనీ అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కే నల్లప్ప, ఏం శివయ్య, కే ఓబులేసు, ఎస్ రాము, బ్రహ్మయ్య ఆచారి, వెంకటేశులు, రాము, శ్రీరాములు, రాజు రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవమ్మ జాతరకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రి,ఎంపీలను ఆహ్వానించిన ధర్మ తేజ







**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్**

జనవరి 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు రాకెట్ల గ్రామంలో ఎన్నో సంవత్సరాల తర్వాత వైభవంగా జరిగే దేవమ్మ జాతరకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, బండారు శ్రావణి, ఎమ్మెస్ రాజు, దగ్గుపాటి వెంకట ప్రసాద్, హిందూపూర్ పార్లమెంట్ పార్థసారథి, మంత్రి సవితమ్మ ను టిడిపి యువ నాయకులు ధర్మ తేజ వారి స్వగ్రామంలో జరగబోయే దేవమ్మ జాతరకు ఆహ్వానించారు. గత 15 రోజుల ఎన్నో సంవత్సరాల తర్వాత ధర్మ తేజ స్వగ్రామం అయినటువంటి రాకెట్ల గ్రామంలో జరగబోయే దేవమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలను పార్టీ నాయకులను ఆహ్వానించడంలో యువ నాయకులు బిజీగా ఉన్నారు.





# అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి - సీఐటీయూ




**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం గాంధీ విగ్రహం కూడలి సమీపము నందు శుక్రవారం సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో జనవరి 4న చలో విశాఖ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజలకు పిలుపునిచ్చారు. జనవరి 4వ తేదీ విశాఖలో జరిగే అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ జిబుజాత కార్యక్రమము నిర్వహించారు. పలు కార్మిక సమస్యల సాధన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ వి నాయుడు, కార్యదర్శి నాగేంద్రకుమార్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పుల్లన్న, మల్లేష్, సీఐటీయూ యాడికి మండల ప్రాజెక్టు లీడర్ మహాలక్ష్మి, సీఐటీయూ నాయకులు బషీర్ అహమ్మద్, మాయకుంట్ల మోహన్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.






# సాంబశివరావుకు నివాళులర్పించిన..

## రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు

కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :టీవీ9 అధినేత రజనీకాంత్ తండ్రి, వెల్లలచెరువు సాంబశివరావుకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి గుంటూరు పట్టణం లోని టౌన్ కన్వెన్షన్ నందు కార్యక్రమంలో పాల్గొని సాంబశివరావు చిత్రపటానికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి ప్రకాష్ నారాయణ, తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సుధీర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, చిలకలూరిపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి  పాల్గొని టీవీ9 అధినేత రజినీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దు:ఖ సమయంలో తమ ప్రగాఢ సానుభూతిని మనోధైర్యాన్ని తెలియజేస్తున్నామని, అనంతరం సాంబశివరావు ఆత్మకు శాంతి చేకూరాలని, రజనీకాంత్ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఇరు రాష్ట్రాల మంత్రులు ఎమ్మెల్యేలు ప్రార్థించారు.








# క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారమవ్వాలి...

### ప్రజా దర్బార్ లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి, డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ.. ప్రజా దర్బార్ కు వచ్చిన ప్రతి అర్జీకి తగిన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. 33 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత.. పుట్టపర్తి నియోజకవర్గంలోని 33 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 28,24,776 లక్షలు విలువ చేసే చెక్ లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పత్తి చంద్రశేఖర్ అన్నారు.

# పౌరాణిక కళాకారుడు ధ్యామప్ప హఠాన్మరణం..



కుందుర్పి(మేజర్ న్యూస్) : ఎర్రగుంట దామప్ప మాస్టర్ అంటేనే పౌరాణిక గ్రామీణ కళలు గుర్తుకొస్తాయి.ఆ కళాకారుడు ధ్యావప్ప(72) గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించారు. మండలపరిధిలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన హార్మోనిస్టు ధ్యామప్ప గ్రామీణకళలకు జీవం పోసేవాడు. పౌరాణిక నాటకాలు,గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పలు కళలు, కళాకారులను ఎంతో ఇష్టపడే దేవప్ప అలాంటి కళాకారులను ప్రోత్సహించే విషయంలో ఎప్పుడు ముందుండేవారు.ఆయన మరణంతో గ్రామీణ కళాకారులు ఆయనతో పనిచేసిన తీపి గుర్తులను గుర్తుచేసుకున్నారు..ఆయన మరణం పట్ల అనేకమంది ప్రగాఢ,సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.

# 13వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ పర్యటన



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని 13వ వార్డు (వడ్డే కాలనీ) లో మున్సిపల్ చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్ శుక్రవారం పర్యటించారు. స్థానిక శాసనసభ్యులు సురేంద్రబాబు ఆదేశాల మేరకు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ తో కలిసి ఆమె ఈ వార్డు సందర్శన చేపట్టారు. పర్యటనలో భాగంగా చైర్ పర్సన్ వార్డులోని వీధుల్లో తిరుగుతూ, స్థానికులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలు, తాగునీరు, ఇతర వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఉన్న మురికి నీటి కాలువలను, అపరిశుభ్ర ప్రాంతాలను ఆమె స్వయంగా పరిశీలించారు. వార్డులో కావలసిన అభివృద్ధి పనుల గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి, త్వరలోనే సమస్యలను పరిష్కరించి వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వడ్డే తిమ్మరాజులు, వడ్డే నాగరాజు, వార్డు అధ్యక్షుడు నాగరాజు, డీలర్ జయరాం, మాజీ వార్డు అధ్యక్షులు రామాంజి, గోపి, అజయ్ మరియు ఇతర నేతలు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ మరియు సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# స్వచ్ఛభారత్ లో భాగంగా పల్లెలకు ఫుడ్ కార్ట్స్ పంపిణీ

### - ఈవోపీఆర్డి చంద్రమౌళి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం నుండి ఫుడ్ కార్ట్స్ (చెత్త సేకరణ బండ్లు) తెప్పించి పంపిణీ చేస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. గ్రామాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని, ఈ పరిస్థితిని మార్చేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటి నుంచి చెత్తను సేకరించి శుభ్రంగా నిర్వహించేందుకు ఈ ఫుడ్ కార్ట్స్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కనేకల్ మండల పరిధిలోని గ్రామాలతో పాటు, ఇక్కడి నుంచి రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలానికి కూడా ఫుడ్ కార్ట్స్ పంపిస్తున్నామని చంద్రమౌళి తెలిపారు. గ్రామస్థులు స్వచ్ఛతపై అవగాహన పెంచుకుని ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని ఆయన కోరారు. స్వచ్ఛమైన గ్రామాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, అందరూ కలిసి శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యేగా సురేంద్ర బాబును మళ్ళీ మళ్ళీ గెలిపిద్దాం

### ఎమ్మెల్యే నాయకత్వాన్ని బలపరుస్తాంఎమ్మెల్యే సురేంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం - కురుబ కులస్తులు

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా సురేంద్రబాబును మళ్లీ మళ్లీ గెలిపిద్దామని కురువ కులస్తులు ఏకధాటిగా శపథం చేసి ప్రజా వేదికలో పెద్ద సంఖ్యలో వెళ్లి ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన సన్మానం చేశారు. యువత కురుబ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇటీవల వైసిపి నుండి టిడిపిలోకి చేరిన దొనస్వామికి సన్మానం చేసి ప్రజావేదికలో చేరుకున్నారు. ఈ సందర్భంగా దొనస్వామి, బూసప్ప, గుండెగానపల్లి కురువ కులస్తులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని బలపరచడానికి రాష్ట్రస్థాయిలో కురుబ కులస్తులు కంకణం కట్టుకున్నారని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబును స్థిరస్థాయిగా ఎమ్మెల్యేగా గెలిపించడానికి శక్తి వంచనీయ లేకుండా కురుబ కులస్తులు పనిచేస్తామని ప్రజా వేదికలో పేర్కొన్నారు.



ఎమ్మెల్యే అభివృద్ధి దేయంగా పనిచేస్తున్నారని, పార్టీలకు ప్రాంతాలకు కులాలకు అతీతంగా అభివృద్ధికి దాహదపడుతున్న ఎమ్మెల్యేకు కురబ కులస్తులు తెలుగుదేశం పార్టీ కోసం శక్తివంచనీయ లేకుండా పనిచేస్తామని ఎమ్మెల్యే సమక్షంలో గుండుగానపల్లి కురుబ కులస్తులు భరోసా కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు కురువ కులస్తులకు యువకులు ఘన సన్మానం చేశారు.

## వైభవంగా సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు

### తాలూకా కార్యదర్శిమల్లికార్జునమండల కార్యదర్శి నాగేంద్ర



**కూడేరు మేజర్ న్యూస్:-** స్థానికమండల కేంద్రంలోని విఘ్నేశ్వర కాలనీలో శుక్రవారము సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర అధ్యక్షతన,సిపిఐ పార్టీ వంద సంవత్సరాల వేడుకలను అటహాసంగాఘనంగా నిర్వహించారు. ముందుగా రైతు సంఘం సీనియర్ నాయకులురమణ,ముట్టాల శ్రీరాములు, రమణప్ప, పెరుగు సంగప్ప,ప్రసాద్,చేతులమీదుగా సిపిఐ పార్టీజెండాను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఏర్పాటుచేసినసభలోసిపిఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 ఆవిర్భవించి దేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రం కోసం దేశంలో ఉన్న కార్మికులు కర్షకులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని ఈ సందర్భంగా అలనాటి నాయకులు ఎన్నో పోరాటాలు ప్రజల కోసం ప్రభుత్వాలతో పోరాడిన కామ్రేడ్ నాయకుల చూపిన పోరాటాల ఆదర్శం తోనే వందరోజుల సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నామని నాయకులను కార్యకర్త ఉద్దేశించి మాట్లాడారు.నాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాట రూపకల్పన చేసింది సిపిఐ పార్టీ అని మండల కార్యదర్శి నాగేంద్రతెలియజేశారు.అన్నాఈనాటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా త్యాగాల విజయ స్ఫూర్తి సభలను ఘనంగానిర్వహిస్తున్నరన్నారు. ఈకార్యక్రమంలోమండలసహాయకార్యదర్శి మల రాయుడు. మండలనాయకులు వెంకటేష్. మాజీ కో ఆప్షన్ నెంబర్,ఖాసీం పీరా,సంజీవపురం వెంకటేష్. అశ్వర్తమ్మ,చోళసముద్రం ఈశ్వరమ్మ,అదెమ్మ,రామలక్ష్మి, నాగమ్మ,జయమ్మ వివిధ గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు





**అనంతపురం విద్య మేజర్ న్యూస్** పుష్యమాసం షష్టి సందర్భంగా అనంతపురం శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం అనంతేశ్వర స్వామి దేవాలయం లో శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం సుగంధ ద్రవ్యాలతో గంగాభిషేకం, పుష్పార్చన గావించారు. గత పది సంవత్సరాలుగా పూజ దాతలు తలుపుల రామయ్య సంతతి తలుపుల మల్లికార్జున, నాగేంద్ర సుబ్రమణ్యం వారి ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి బంధువులు 75 కుటుంబాల సమక్షంలో ఇంటి దేవుడైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి పల్లకి సేవ నిర్వహించారు. ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం తీర్థప్రసాదాలను వినియోగించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కగ్గల్లు రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండల పరిధిలోని కగ్గల్లు రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా యూరియా, ఇతర ఎరువుల పంపిణీ, నిల్వలు, పంటల సాగు వివరాలు, సమస్యల గురించి రైతులతో చర్చించి వారికి యూరియాను వివిధ పంటల మోతాదు ప్రకారం ఎరువులు వాడాలని,అధికంగా వాడడం వలన భూమి, నీటి కాలుష్యం పెరుగడం కాకుండా తెగుళ్లు ఎక్కువ అవడం జరుగుతాదని , ఎరువులు నిల్వలు జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఇన్చార్జ్ కృష్ణయ్య, డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్ , మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, విస్తరణ అధికారులు పుష్పలత ,శంకర్ రెడ్డి ,ఆర్.ఐ అమర్ ,వీఆర్వో రైతు సోదరులు హనుమంత రాయుడు ,నాగన్న ,రాజప్ప, సంజీవప్ప మొదలగు వారు పాల్గొన్నారు.

### జిల్లా మహాసభలు

## విజయవంతం చేయండి

### యాదవ సంఘం నాయకులు



**సోమందేపల్లి , మేజర్ న్యూస్:** జిల్లా యాదవ మహా సభను విజయవంతం చేయండని సోమందేపల్లి మండల యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. 28న సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో గణేష్ సర్కిల్ సాయిరాం కళ్యాణమండపం నందు జరుగుతున్న జిల్లా యాదవ మహాసభను విజయవంతం చేయండి అంటూ శ్రీ వేణుమాధవ్ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వేణు మాధవ్ యాదవ వెల్ఫేర్ సంఘం మండల నాయకులు శ్రీ కృష్ణుడి గుడి ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ యాదవుల ఐక్యత నిరూపణ, రాజకీయ వాటా తదితర విషయాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడానికి జిల్లా కమిటీ పిలుపు మేరకు గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయడానికి కదలి రావాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్యులుగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు లాక వెంగళరావు యాదవ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండమల తిప్పేస్వామి యాదవ్, అన్న రామచంద్ర యాదవ్, రఘువీరా రెడ్డి, తదితరులు హాజరవుతున్నారని, జిల్లాలో యాదవుల జనాభా నిరూపణ గా ఉండాలని ప్రతి కుటుంబం నుండి అందరూ రావాలని పిలుపునిచ్చారు. యాదవులు అధిక సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటుకొని చేయి చేయి కలుపుదాం ఐక్యతను సాధిస్తూ తమ హక్కులను సాధించుకోవడం కోసం ఉద్భవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. రండి కదలి రండి మహా సభను విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లక్ష్మీ నరసింహులు, మండల అధ్యక్షులు జి మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అమరప్ప యాదవ్,ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్ ,మాజీ ఉపాధ్యక్షులు ముత్యాల యాదవ్, ప్రచారం కార్యదర్శి రమేష్ యాదవ్ ,యూత్ అధ్యక్షులు మైలార్ యాదవ్, యూత్ ప్రచారం కార్యదర్శి నాగరాజు యాదవ్, ఉపేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### 18వ అఖిల భారత మహాసభలు

## జయప్రదం చేయండి

### సిఐటియు ఆధ్వర్యంలో జీపు జాతా ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్



**కదిరి, మేజర్ న్యూస్:** సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ పిలుపునిచ్చారు. శుక్రవారంపట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జై ఆనంద్ మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరిగే మహాసభలను జయప్రదం కోరారు. సిఐటియు ఆలిండియా మహాసభలు ఆంధ్ర రాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతున్నాయని, ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని, ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, దేశంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, తీర్మా నాలు చేయబోతున్నామన్నారు. జనవరి 4వ తేదీన విశాఖపట్నం మున్సిపల్ గ్రౌండ్ లో లక్షలాది మంది కార్మికులతో ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ సీనియర్ నాయకులు రామ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎల్ నరసింహులు, జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా ఆఫీస్ బేరర్స్ సాంబశివ, బాబ్ జాన్, పెడపల్లి బాబా అంగన్వాడీ యూనియన్ నాయకులు సుజాత, రంగమ్మ, భారతి, మున్సిపల్ యూనియన్ నాయకులు బాలకృష్ణ, జనార్ధన్,సివిల్ సప్లై యూనియన్ నాయకులు శివ, భవన నిర్మాణరంగం రమేష్, శ్రీదేవి, గౌరమ్మ సిఐటియు నాయకులు ముస్తాక్, రామ్మోహన్, ఆంజనేయులు, జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

### భారత కమ్యూనిస్టు పార్టీ

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం సిపిఐ నాయకులు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకోవడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పోరాట ప్రస్తావనం. 1925లో స్థాపితమైన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత రాజకీయ చరిత్రలో ఒక కీలకమైన స్తంభం బ్రిటిష్ పాలనలో పేదల కార్మికులు రైతులు ఎదుర్కొన్న అన్యాయాలకు ఎదురుగా నిలిచిన పార్టీగా సిపిఐ ఆవిర్భవించిందన్నారు. స్వాతంత్ర్య పోరాటం లో కార్మిక ఉద్యమాలు రైతు సంఘాలు ప్రజా ఉద్యమాల ద్వారా పార్టీ ప్రజల్లో చైతన్యం నింపింది.స్వాతంత్ర అనంతరం కూడా భూమి సంస్కరణలకు కార్మికుల హక్కులు ప్రజాస్వామ్య విలువల కోసం సిపిఐ నిరంతరం పోరాడింది. జైల్లను నిషేధాలను ఎదుర్కొన్న పార్టీ వెనకడుగు వేయలేదని, వందేళ్ల పూర్తి చేసిన సిపిఐ సమానత్వం, న్యాయం, సెక్యులరిజం లక్ష్యాలతో ముందుకు సాగుతుంది. ఎర్రజెండా కింద సాగిన ఈ శతాబ్దాల పోరాటం భవిష్యత్తులో మార్గదర్శం తెలంగాణ భూమి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణాలు బలి కొనింది నిరంతరం ప్రజల కోసం కార్మికుల కోసం సిపిఐ పార్టీ ఎప్పుడు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బాల స్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శి చాంద్ బాషా ,అంజనమ్మ, చేనేత జిల్లా నాయకులు శిలా నారాయణస్వామి, మండల నాయకులు గంగరాజు, మల్లేష్, స్నేహలత, నగర్ అల్లా బకాష్, సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, పల్లె ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలకు కృతజ్ఞతలు

### - మైనార్టీ నాయకుడు అబ్బాస్ ఖాన్



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావము నుంచి క్రియాశీలకంగా పనిచేసి నందుకు అధిష్టానం గుర్తించి నల్లమాడ మండలానికి చెందిన మైనార్టీ నాయకుడు పఠాన్ అబ్బాస్ ఖాన్ తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ చేసిన సేవలను గుర్తించి ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల భవిష్యత్తులో పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయడంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నాయకులతో కలిసి పనిచేయడానికి సాయి శక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. తనపై ఎంతో నమ్మకముతో ఈ పదవికి ఎంపిక చేసిన జిల్లా నాయకత్వానికి మండల నాయకులకు కృతజ్ఞత తెలియజేశారు. మండలంలో రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి పంచాయతీ ఎన్నికలలో తెదేపా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసి మండలం నూటికి నూరు శాతం తెలుగు దేశం పార్టీ సభ్యులను గెలిపించడానికి సాయి శక్తుల కృషి చేయ నున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ గెలుపు కోసం తన కుటుంబ సభ్యులతో సహా నిరంతరం శ్రమించి, ప్రతిపక్ష పార్టీ నాయకులతో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని మండలంలో తనదైన శైలిలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన మేజర్ న్యూస్ వివరించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే శాసన సభ్యురాలు మాజీ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వివరించారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానన్నారు.

# కన్వీనర్‌కు ఘన సన్మానం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇందుకూరివారిపల్లిలో టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్ బాబుకు టిడిపి నాయకులు కూటమి సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల కన్వీనర్ గా రెండవసారి నియమించినందుకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు. తమ ఎన్నికకు సహకరించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా స్థానిక నేతలతో కలిసి ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యకర్తలు, అభిమా నుల మధ్య కేక్ కోసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ వైస్ వెంకటరెడ్డి, పంతులచెరువు నీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఉత్తన్న, యువ నాయకులు రమణారెడ్డి, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల అంజనప్ప, నాసు నర్సింహులు, రమణ, టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్జర్వర్ దొడగట నారాయణ ఘనంగా సన్మానించిన వైకాపా నాయకులు



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :-** కంబదూర్ రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ గా నియమించబడిన దొరకట్ల నారాయణను శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కోఆర్డినేటర్ ఎర్రంపల్లి కృష్ణమూర్తి, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి, పార్టీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల భూములను కబ్జాదారుల నుండి కాపాడండి

**– డిఆర్ఓ మలోలాకు జిపిఎస్ఎస్ నాయకుల విజ్ఞప్తి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో గిరిజన భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని డిఆర్ఓ మాలోలకు గిరిజన ప్రజా సంక్షేమ సంఘం( జిపిఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్ శుక్రవారం జిల్లా కలెక్టర్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గర్మా మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజనులు సాగు చేస్తున్న భూమిలో ఆన్లైన్ రికార్డులలో గిరిజనులు కాని వారు కొంతమంది అగ్ర కులస్తులు పేర్లు నమోదు చేసుకొని కబ్జాలకు పాల్పడి పట్టా పాస్ బుక్కులు పొందారను, గిరిజనుల భూములను కబ్జాదారుల నుండి రక్షించకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్ జన్మదిన సందర్భంగా లక్ష్మిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజ



**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ మండలం స్థానిక వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్ జన్మదిన వేడుక సందర్భంగా గుడిబండ వెలసిన లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండాలని మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా నిర్వహించారు, జి బి శివ కుమార్ అన్న అష్ట ఐశ్వర్యాల తో ఆరోగ్యం నిండు నూరేళ్లు దేవుని ఆశీస్సులు ఉండాలని మంచి పరిపాలన అందించాలని వైయస్సార్సీపి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మడకశిర మహిళా అధ్యక్షురాలు అంజలి, మాజీ డీలర్ అధ్యక్షులు నాగరాజ్, వైఎస్ఆర్సిపి యువ నాయకులు భోజరాజ్, నటరాజ్, సాహిద్, కరి, లింగప్ప, హిరేతుర్పి భోజరాజు,లోకేష్,శ్రీ రామప్ప, పెట్రోల్ బంక్ తిప్పేస్వామి, రామంజి, మంజు, ఇంద్ర, నాగమణి, మమత కార్యకర్తలు నాయకులు అభిమానులు జి బి శివకుమార్ అన్న కి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సిపిఐ 101వ ఆవిర్భవ దినోత్సవం

**దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక, సోషలిస్ట్, సామాజిక భావనలు ముందుకు తెచ్చిన ఘనత సిపిఐ దే..**

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్**



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :-** భారతావని సిగలో వందేళ్ల ఉద్యమ చరిత్ర సిపిఐదని, దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక, సౌమ్యవాద సామాజిక, అభ్యుదయ భావనలు ముందుకు తీసుకు రావడంలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని, మత ఉన్మాద పాలకవర్గాలకు వ్యతిరేకంగా సిపిఐ శ్రేణులు ఉద్యమించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక కళ్యాణదుర్గం టీ సర్కిల్ నందు పట్టణ కార్యదర్శి ఓంకార్ అధ్యక్షతన సిపిఐ 101వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించి, సిపిఐ రూరల్ మండల కార్యదర్శి ఆంజనేయులు బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్ పట్టణ సహాయ కార్యదర్శి బుడెన్ తో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ క్రియాశీలక పాత్ర పోషించిందని, స్వాతంత్రం కోసం వందలాది ప్రాణ త్యాగాలతో పాటు మొదట సంపూర్ణ స్వాతంత్ర తీర్మానం చేసిన ఘనత సిపిఐది అన్నారు. దున్నేవాడికే భూమి నినాదంతో దేశంలో లక్షలాది ఎకరాలు భూమి పేద ప్రజలకు పంచిందన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మండల సహాయ కార్యదర్శి శ్రీనివాసులు నాయక్, హసీనా, ఏఐఎస్ఎఫ్ నాయకులు రజని పవన్,గీతమ్మ,గౌరమ్మ, నీలకంఠ తిమ్మప్ప ఎద్దుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ న్యాయవాదులకు న్యాయ మిత్ర పథకం అమలు చేయాలి

**– న్యాయవాదులు డిమాండ్**



**హిందూపురం మేజర్ న్యూస్:-** హిందూపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ మిత్ర పథకం అమలు పరచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక కోర్ట్ ఆవరణము నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం న్యాయమిత్ర పథకం అమలుపరచాలి,పెండింగ్ లోఉన్న 18 నెలల గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో లా నేస్తం పథకం అమలుపరిచి జూనియర్ న్యాయవాదులకు నెలకు5 వేలు ఇస్తుండేవారన్నారు. అది జూనియర్ న్యాయవాదులకు కొంతవరకు ఊరట నిచ్చిందన్నారు. అయితే నాడు యువగలం పాదయాత్ర చేపట్టిన ప్రస్తుత మంత్రి నారా లోకేష్ పిఠాపురంలో తాము అధికారంలోకి వస్తే న్యాయమిత్ర పథకం అమలుపరిచి జూనియర్ న్యాయవాదులకు నెలకు 10 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చి18 నెలలు అయినా న్యాయ మిత్ర ఊసే లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న18 నెలలకు సంబంధించి ఒక్కొక్కరికి 1,80,000 వేల రూపాయలు జూనియర్ న్యాయవాదులకు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇదేవిధంగా జూనియర్ న్యాయవాదుల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలన్నీ అమలుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ కాదు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

**ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడి చెత్త అక్కడే మామూళ్ల మత్తులో తూగుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోని సిబ్బంది**



**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డంపింగ్ యార్డ్ ను తలపిస్తోంది. ఇటీవల కొత్త కాంట్రాక్టర్ గా వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రాంగణంలో ఎక్కడి చెత్త అక్కడే ఉంటున్న అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇందుకు ప్రధాన కారణం సంబంధిత కాంట్రాక్టర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారులకు మామూలు అందించిన నేపథ్యంలోనే వారు నోరు మెదపడం లేదని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీ సమీపంలో భారీ ఎత్తున చెత్తను డంపు చేసి పెట్టారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను నెలకొల్పాల్సిన ప్రాధాన్యత క్రమంతో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ దుర్వాసన వెదజల్లుతున్న కనీసం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏకంగా ఆసుపత్రిలోని బెడ్ షీట్లను చెత్తలో కలిపి పడేస్తున్న అధికారులు మాత్రం ఏ మాత్రం చర్యలు చేపట్టడం లేదు. సంబంధిత కాంట్రాకర్ అందించిన మామూలుతో వారు నోరు మెదపడం లేదని విమర్శలు ఉన్నాయి. వార్డులలో దుర్వాసన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన వార్డులలో సరైన పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ఆయవార్డులు పూర్తిగా చెత్త మయంగా మారాయి. దీనికి తోడు ప్రధాన వార్డులలో దుర్వాసన వెదజల్లుతున్న కనీసం అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సదరు కాంట్రాక్టర్ పారిశుద్ధ్య పనులను చేపట్టకుండా కేవలం తన స్వార్థ రాజకీయాలతో ఆసుపత్రిలో పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రోగులు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ముక్కు మూసుకొని ఆయా వార్డులలో ఉండాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. పర్యవేక్షించని అధికారులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఇక్కడే స్థానికంగా ఉంటూ సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన సదరు అధికారులు కనీసం కనిపించకుండా తిరుగుతున్నారు. కేవలం నెలలకు సరిపడా జీతాలను తీసుకుంటూ కాలాన్ని గడిపేస్తున్నారే తప్ప ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న దౌర్భాగ్యమైన పనులకు ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం తమ కార్యాలయాలకు పరిమితమవుతున్న సదరు అధికారులు ఇష్టానుసారమైన తమ విధుల నేపథ్యంలోనే ఇలాంటి పరిస్థితి నెలకొందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెత్తనం చాలా ఇస్తూ కాలాన్ని గడుపుతున్నారే తప్ప ఆసుపత్రిలో పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పీజీఆర్ఎస్ ద్వారా సమస్యలకు పరిష్కారం

**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పీజీఆర్ఎస్ సిస్టం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం వేగవంతం అవుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, పీజీఆర్ఎస్ సిస్టంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. పిర్యాదు దారుల నుండి అందిన అర్జీలపై మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతి దశలోను సమీక్షిస్తున్నందున త్వరగా పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు తాను 463 పిర్యాదులు స్వీకరిస్తే అందులో 207 పిర్యాదులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, మండల కన్వీనర్ హనుమంతు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి రాజు, తిప్పేస్వామి తో పాటు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు పాల్గొన్నారు.

## మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను అమరావతిలో ఆయన ఛాంబర్ లో బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ శుక్రవారం పుష్ప గుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేష్ మంత్రి దృష్టికి అనంతపురం జిల్లాలో ప్రజల సమస్యలను తీసుకెళ్లారు. అభివృద్ధికి ఆటంకంగా మారిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, వాటికి తక్షణమే పరిష్కారం చూపాలని మంత్రిని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి..

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక్కం మధుసూదన్ రెడ్డి



**ధర్మవరం; రూరల్ మేజర్ న్యూస్;** ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకుంటే జీవితం సుఖమంతం అవుతుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులను కూడా స్వీకరించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఒక లక్ష రూపాయలను విరాళంగా గురుస్వామి విజయ కుమారికి అందజేశారు. అనంతరం స్వాములకు భక్తిశ్రద్ధలతో వారు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప మాలధారణ భక్తాదులు పాల్గొన్నారు.

## రేపే అనంత వైద్య కళాశాల 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**అనంతపురం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీ, అనంతపురం 2000 బ్యాచ్ ఎంబీబీఎస్ వైద్య విద్యార్థుల రీయూనియన్ డిసెంబర్ 27, 28 తేదీలు ఘనంగా స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో జరగనున్నాయని అనంత వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జనరల్ సర్జరీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ఈ ప్రోగ్రామ్ లో హైలైట్స్ గా కాలేజీ మరియు హాస్పిటల్ సందర్శన తో పాటు, ప్రస్తుత సిబ్బందితో సమావేశం నిర్వహించి వారి సూచనలతో వైద్య కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని ఏ విధంగా అందించగలము తెలుసుకునే ప్రయత్నం చేస్తామని అలాగేమాజీ గురువులతో సమావేశం వారికి చిరు సత్కారం చేయదలచామని, గత స్మృతులను నెమరు వేసుకుంటూ సాంస్కృతిక కళా కార్యక్రమాలు నిర్వహించదలిచామని తెలిపారు. ఈ రీయూనియన్ ద్వారా మాజీ విద్యార్థులు తమ గురువులు, సహపాఠులతో భావోద్వేగ సమావేశాలు జరిపి, కాలేజీ జ్ఞాపకాలను పునరుద్ధరించుకోనున్నారు. ఈ సమావేశంలో డా. హరికృష్ణ, డా. మౌలాలీబాషా, డా. మధుసూదన్, డా. కుల్దీప్, డా. రఘునాథ్ రెడ్డి, డా. శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలను తొలగించకపోతే ధర్నా చేపడతాం



**రాయదుర్గం, మేజర్ న్యూస్** : నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలం, ఉద్దేహాళ్ గ్రామంలో బళ్లారి రహదారి పక్కన సర్వే నెంబర్ 227లోని దేవాలయ భూముల ఆక్రమణలను రెవెన్యూ అధికారులు వెంటనే తొలగించాలని, లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా చేపడతామని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు తెలిపారు. నేటి దినపత్రిక "సూర్య"లో శుక్రవారం "ఉద్దేహాళ్ లో ఓ టీడీపీ నాయకుడి భూ దందా" అనే శీర్షిక తో వచ్చిన వార్తపై ఆయన మాట్లాడారు. దేవాలయానికి చెందిన అత్యంత విలువ కలిగిన భూమిని ఆక్రమించుకుంటున్నా.. రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారా? అంటు ప్రశ్నించారు. అందులోను హైకోర్టులో ఉన్న భూమిని ఆక్రమించుకుని కోర్టు ఆదేశాలను భేఖాతరు చేయడం సమంజనం కాదన్నారు. సామాన్య ప్రజలు 5 అడుగులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటేనే నానాయాగీ చేసే అధికారులు బడాబాబులు ఎకరాల కొద్దీ ఆక్రమించుకున్నా, ఏమి తెలియనట్టు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమ కట్టడాలకు ఏర్పాటు చేసిన ఇనుప పైపులను తొలగించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా

## యువత నిర్ణయాలు ఉండాలి

**– ఎస్కేయూ ఫార్మసీ కళాశాలలో ఘనంగా వీర్ బాల్ దివాస్ వేడుకలు**




**అనంతపురం మేజర్ న్యూస్** : దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా యువత నిర్ణయాలు ఉండాలని ఎస్కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. సోమశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ యూనిట్1 ఆధ్వర్యంలో "వీర్ బాల్ దివాస్" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో పలు పోటీ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వీర్ బాల్ దివాస్ సందర్భంగా "భవిష్యత్ భారతదేశానికి యువత పాత్ర" అనే అంశంతో పాటు వివిధ అంశాలపై వాదోపవాదాల పోటీ నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు మధ్యాహ్నం 1.30 గంటలకు కళాశాలలో నిర్వహించారు. అందరు విద్యార్థులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాదోపవాదాల సందర్భంగా పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, యువత పేదరిక నిర్మూలన, విద్యాభివృద్ధి, ఉద్యోగ భద్రత, అవినీతికి వ్యతిరేక పోరాటం వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దేశాభివృద్ధి కోసం యువత రాజకీయాల్లో సైతం చురుకుగా పాల్గొనాలని పలువురు అభిప్రాయపడ్డారు. నినాద రచన పోటీలు కూడా నిర్వహించగా, విద్యార్థులు వివిధ అంశాలపై ఆకట్టుకునే నినాదాలను రచించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సత్య సౌమ్య మాట్లాడుతూ, యువత ఆలోచనలు దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. సోమశేఖర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి సత్య సౌమ్య పాల్గొన్నారు. దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలిచే పిల్లలు, యువతలో వీరత్వం, దేశభక్తి, సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 26న 'వీర్ బాల్ దివాస్' ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి ఘనంగా ప్రారంభించనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రం, జిల్లా స్థాయిల్లో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, యువజన సంఘాల ద్వారా విస్తృత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పిల్లలు, యువతలో దేశ నిర్మాణంపై అవగాహన కల్పించడమే ఈ వేడుకల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

### కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై

## పోరాటాలకు సిద్ధం కండి

**– సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పిలుపు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పిలుపునిచ్చారు. నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన సిపిఐ వంద సంవత్సరాల వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున హాజరయ్యారు. తొలుత సిపిఐ జెండాను ఎగరవేశారు. అనంతరం ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రాకముందే 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా పనిచేస్తుందని గుర్తు చేశారు. స్వాతంత్రం అనంతరం దేశంలో వెట్టి చాకిరికి దోపిడీకి వ్యతిరేకంగా, పేదలందరికీ పక్కా గృహాలు, సాగు భూముల కోసం సిపిఐ నాయకత్వమే పోరాడిందన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు ప్రజలకు మోసపూరిత హామీలను గుప్పించి.. అధికారంలోకి వచ్చాక నెరవేర్చకుండా వంచనకు గురిచేస్తున్నాయని విమర్శించారు. ఖమ్మంలో జనవరి 18న జరిగే శతజయంతి ఉత్సవ వేడుకలో పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణయ్య, సంతోష్ కుమార్, కుళ్లాయి స్వామి, చిరంజీవి, పార్వతీ ప్రసాద్, వై ఎల్ రామాంజనేయులు, నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, జిల్లా సమితి సభ్యులు, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర శ్రేష్టి భక్తులతో కిట కిటలాడిన వీరభద్ర ఆలయం

**ప్రత్యేకపూజలో కర్ణాటక భక్తులు**





**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన కుందుర్పి లో సుబ్రహ్మణ్యేశ్వరశ్రేష్టి కార్యక్రమం శుక్రవారం కన్నుల పండువగ జరిగింది. ఈ సందర్భంగా వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరభద్రస్వామికి ఆంధ్రానుండి కాకుండా కర్ణాటక నుండి అధిక సంఖ్యలో భక్తులువస్తుంటారు. శుక్రవారం సుబ్రహ్మణ్యేశ్వర శ్రేష్టి సందర్భంగా కర్ణాటకలోని హుబ్లీ,సిరా,హుబ్బి తదితర ప్రాంతాల నుండి అనేకమంది కర్ణాటక వాసులు విచ్చేసి స్వామివారికి ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి కర్ణాటక భక్తులు వెండి కిరీటాన్ని అందించారు. సాయంకాలం జరిగిన గ్రామోత్సవంలో భాగంగా స్వామివారి ఉత్సవవిగ్రహాన్ని వీరభద్రస్వామి దేవాలయం నుండి కోటఆంజనేయస్వామి రామాలయం,మార్కెట్ సర్కిల్, బ్యాంక్ సర్కిల్, మీదుగా ఊరేగించారు. వందలాదిమంది భక్తులు ప్రత్యేకపూజలలో పాల్గొని స్వామి తీర్థ,ప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా ఉచిత అన్నదానకార్యక్రమాన్ని ఏర్పాటు చేసినభక్తులు విద్యుత్ దీపాలతో మిరమిట్లు గొలుపేలా ఆలయాన్ని అలంకరించారు. విద్యుత్ కాంతుల నడుమ వీరభద్రస్వామి ఆలయం ఎంతో అందంగా కనివిందు చేసింది.



## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో శుక్రవారం సీపీఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. కష్టజీవుల పార్టీ అయిన సీపీఐ 1925 డిశంబర్ 26వ తేదీన పురుడు పోసుకుందని తెలిపారు. అప్పటి నుండి నేటి వరకు బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదలు, రైతులు, కార్మికులు, కర్షకుల కొరకు వంద సంవత్సరాలుగా నిరంతరం పోరాటాలు చేసి వారి హక్కులను కాపాడుతోందన్నారు. వంద సంవత్సరాల చరిత్రలో ఎంతో మంది ఎన్నో త్యాగాలు చేశారని, మరెంతోమంది పార్టీ సేవలోనే అశువులు బాసారన్నారు. నిరంతరం శ్రామికుల కోసం ఉద్యమిస్తూ ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న కెరటం సీపీఐ జెండా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీరైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి అంజి, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు నరసింహులు, సీపీఐ నాయకులు దుర్గన్న, రాజు, తరుణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో యూరియా నిలువలను పెంచండి

**-తహసీల్దార్ లక్ష్మీ నరసింహం, వ్యవసాయ అధికారి మంజునాథ్**



**అమరాపురం మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమరాపురం మండలంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ అలాగే మండల తాసిల్దార్ నరసింహం తో కలిసి తనిఖీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు తాసిల్దార్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ అమరాపురం మండలంలోని ఎరువుల దుకాణాలలో ఈ యురియాకు సంబంధించిన నిలువలను తనిఖీ చేయాలని కలెక్టర్ గారి ఆదేశాలు దాని నిమిత్తమై అన్ని ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ అక్కడ స్టాక్ రిజిస్టర్ లను బిల్ బుక్ లను గోడౌన్ న్నందు ఉన్న నిలువలను తనిఖీ చేసి నివేదికను పైకి పంపించడం జరిగిందన్నారు. రైతులకు రాబోయే వారం రోజులలో యూరియా నిల్వలను పెంచాలని దాని నిమిత్తం ఈ తనిఖీలు చేస్తున్నామని తెలియజేశారు.

## చాగల్లులో విందుకు హాజరైన వాల్మీకి సేవాదళ్ నాయకులు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పప్పూరు మండల పరిధిలోని చాగల్లు గ్రామంలో సోలార్ డి.ఈ ఆంజనేయులు చౌడేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి సేవాదళ్ నాయకులు బుల్లెట్ లింగమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే డి ఈ ఆంజనేయులుకు అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు పుష్ప నారాయణ రెడ్డి,వాల్మీకి సంఘం నాయకుడు బోడాయిపల్లి ఆది, ఎస్సీ ఎస్టీ నాయకుడు గంగరాజు, నీలకంఠ ఈశ్వర్ రెడ్డి రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దేవమ్మ జాతరకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రి, ఎంపీలను ఆహ్వానించిన ధర్మ తేజ



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** జనవరి 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు రాకెట్ల గ్రామంలో ఎన్నో సంవత్సరాల తర్వాత వైభవంగా జరిగే దేవమ్మ జాతరకు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, బండారు శ్రావణి, ఎమ్మెస్ రాజు, దగ్గుపాటి వెంకట ప్రసాద్, హిందూపూర్ పార్లమెంట్ పార్థసారథి, మంత్రి సవితమ్మ ను టిడిపి యువ నాయకులు ధర్మ తేజ వారి స్వగ్రామంలో జరగబోయే దేవమ్మ జాతరకు ఆహ్వానించారు. గత 15 రోజుల ఎన్నో సంవత్సరాల తర్వాత ధర్మ తేజ స్వగ్రామం అయినటువంటి రాకెట్ల గ్రామంలో జరగబోయే దేవమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలను పార్టీ నాయకులను ఆహ్వానించడంలో యువ నాయకులు బిజీగా ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి.. ఎమ్మెల్యే

**ప్రజా దర్బార్లో ప్రజలతో మమేకమై వినతులు అందుకున్న ఎమ్మెల్యే గత పాలకుల నిర్లక్ష్యం... ప్రజలకు సమస్యలు శాపంగా మారాయి**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలే పరమావధిగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ప్రదాదర్బాల్లో ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే కృషి ప్రజా వేదికలో కనిపిస్తుంది. పట్టణంలోని ప్రజా వేదికలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా దర్భంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, ప్రజలకు వారి పాలన శాపంగా మారిందని, వ్యవస్థల్ని నాశనం చేసి, ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. సమస్యలతో వచ్చిన ప్రజలను పలకరిస్తూ సమస్య పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలతో ఎమ్మెల్యే మమేకమయ్యారు. విద్యుత్ రహదారి సర్వే సమస్యలు పింఛను తొలగించారని రెవెన్యూ సమస్యలు ఇంటి పట్టాలు ఇలా ఎన్నో సమస్యలను ప్రజల నుండి ఎమ్మెల్యే తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు కోరారు. ప్రజా దర్బార్ కు హాజరైన ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.



## ఇది పేదల బ్యాంకు

**వ్యాపారాల అభివృద్ధి కోసం ప్రజలకు సహకరిస్తాం...**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఇది పేదల బ్యాంకు అని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లో ఉన్న తాడిపత్రి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అదనపు కౌంటర్ ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రారంభించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ ఇది పేదల బ్యాంక్ అని అన్నారు.వచ్చే మార్చి లోపు ఆంధ్రప్రదేశ్లో నెంబర్ వన్ బ్యాంకు గా మారుస్తామన్నారు. టౌన్ బ్యాంకు కు పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు. పట్టణ ప్రజలు సహకారంతోనే బ్యాంకు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, టౌన్ బ్యాంక్ సిబ్బంది, టిడిపి కౌన్సిలర్లు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.